ఈనాడు
జనగామ
ఆదివారం 27 ఆగస్టు 2017 16 పేజీలు

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో
మంచి వక్తగా మారండి!.. ప్రత్యేక శిక్షణ
వివరాలు 16వ పేజీలో



నాణ్యమైన విద్య.. మెరుగైన వైద్యం

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థుల ఆరోగ్య వివరాలను ట్యాబ్‌లో నమోదు చేస్తున్న దృశ్యం 11లో..

ఉద్రిక్తతల నడుమ!

- భూపాలపల్లిలో కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ



మాట్లాడుతున్న జయశంకర్ జిల్లా కలెక్టర్

జయశంకర్ భూపాలపల్లి: భూపాలపల్లి న్యూస్‌టుడే: కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం తెలంగాణ కాలుష్య నివారణ మండలి, నీటి పారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లిలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. వివిధ ప్రాంతాల నేతలు, రైతులు, అధికారులు హాజరయ్యారు. జిల్లా పాలనాధికారి మిగతా 2లో...



మాజీ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతుండగా అడ్డుకుంటున్న తెరాస నాయకులు, కార్యకర్తలు

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం

వివరాలు 7లో..





మార్కెట్ ధరలు

వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే: మార్కెట్లో శనివారం వివిధ సరకులకు లభించిన గరిష్ఠ, కనిష్ఠ ధరలు (క్వింటాల్‌కు) రూపాయల్లో ఇలా ఉన్నాయి. మక్కలు: 1503-1503, కొత్త కందులు: 4361-4159, పెసర్లు: 4511-3559, పత్తి: 5100-4800.

ఉరివేసుకొని గృహిణి ఆత్మహత్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: మానసిక సమస్యతో బాధపడుతున్న గృహిణి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. జీడిమెట్ల పోలీసుల కథనం ప్రకారం.. . వరంగల్ రూరల్ జిల్లా చెన్నారావుపేట మండలం గురిజాలకు చెందిన స్రవంతి(30), వెంకట్రావుకు 12 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు. వీరు బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి షాపూర్‌నగర్‌లో నివసిస్తున్నారు. గత రెండేళ్లుగా స్రవంతి మానసిక వ్యాధితో బాధపడుతోంది. శుక్రవారం రాత్రి భర్త, కుమారుడు పడకగదిలో నిద్రిస్తుండగా ఆమె పూజ గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. శనివారం ఉదయం ఈ విషయాన్ని భర్త గుర్తించాడు. మృతదేహాన్ని పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన మహిళ తండ్రి రామారావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించిన మత్స్య సంఘం డైరెక్టర్

గణపురం,న్యూస్‌టుడే: గణపురం మత్స్య సంఘం ఎన్నికలు అనేక మలుపులు తిరుగుతోంది. స్వతంత్ర అభ్యర్థి మునిగాల రమేష్ హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించారు. తనను తెరాస వారు భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని శనివారం ఆయన ఆయన హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. తనను అనేక రకాలుగా ప్రలోబాలకు గురిచేస్తున్నార న్నారు. అందుకే హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించానన్నారు.

ఉద్రిక్తతల నడుమ!

- భూపాలపల్లిలో కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ
- 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలన్న నేతలు
- భారీగా మోహరించిన పోలీసు బలగాల



సమావేశ మందిరంలో ఎస్పీ భాస్కరన్



నేలపై కూర్చొని నిరసన తెలుపుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

(మొదటిపేజీ తరువాయి)

ఆకునూరి మురళి అధ్యక్షత వహించారు. ప్రాజెక్టు సీఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రాజెక్టు వల్ల 287 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. సాగు, తాగునీటిని అందించడంతో పాటు పారిశ్రామిక అవసరాలను తీరుస్తుందన్నారు. అందరూ మద్దతు పలకాలన్నారు. తర్వాత ఈపీటీఆర్ఐ ప్రాజెక్టు కన్సల్టెంటు కోఆర్డినేటర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని 10 కిలోమీటర్లలో పర్యావరణానికి ఎలాంటి హాని లేదని పేర్కొన్నారు. మంథని ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ భూములిచ్చిన రైతులకు పాదాభివందనాలు తెలిపారు. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతుండగా తెరాస నాయకులు అడ్డుకున్నారు. ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నా ఆయన ప్రసంగాన్ని కొనసాగించారు. ఇరువర్గాల వారు పరస్పరం వాదనలు చేసుకున్నారు. పోలీసులు అందరిని సముదాయించే ప్రయత్నాలు చేశారు. తెరాస ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రావు మాట్లాడుతుండగా మరోసారి గందరగోళానికి దారితీసింది. కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. పోలీసులు జోక్యం చేసుకున్నారు. తనను మాట్లాడించడం లేదని వైకాపా జిల్లా అధ్యక్షుడు అప్పాని కిషన్ నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. తెదెపా మాజీ ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణ ప్రసంగిస్తూ జిల్లాకు సాగు, తాగునీటిని అందించాకే ఇతర ప్రాంతాలకు జలాలను తరలించాలని డిమాండ్ చేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పాపయ్య మాట్లాడుతూ ప్రజల ముందు ప్రాజెక్టు డీపీఆర్‌ను ప్రదర్శించాలని పేర్కొన్నారు. 2013 చట్టం ప్రకారం భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని పలువురు డిమాండ్ చేశారు. సమావేశం ప్రారంభమైన తర్వాతే భారీ వర్షం కురడవంతో మందిరంలోకి నీరు వచ్చింది. కూర్చొనే అవకాశం లేకపోవడంతో చాలా మంది నిల్చునే ఉన్నారు. నాయకులే ఎక్కువగా అభిప్రాయాలు తెలియజేశారు. రైతులకు చాలా తక్కువగా అవకాశం ఇచ్చారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సమావేశ స్థలానికి వచ్చే దారిలో ఆరుచోట్ల తనిఖీలు చేపట్టారు. పర్యావరణంపై తెలియజేసిన అభిప్రాయాలను కేంద్ర పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ పరిశీలన కోసం పంపిస్తున్నట్లు పాలనాధికారి తెలిపారు. కార్యక్రమంలో జేసీ అమయ్‌కుమార్, కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ రీజియన్ కార్యాలయ ఇంజినీరు సురేష్‌బాబు, మేడిగడ్డ బ్యారేజీ ఈఈ ఓంకార్ సింగ్, ఆర్డీవో వీరబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



వరుసలో మందిరంలోకి వెళ్తున్న దృశ్యం



పేర్లు నమోదు చేసుకుంటున్న రైతులు



సమావేశ మందిరం వద్ద పోలీసు బందోబస్తు

భారీ బందోబస్తు మధ్య ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

భూపాలపల్లి క్రైం, న్యూస్‌టుడే: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూరునగర్ ప్రాంతంలో శనివారం కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధి శాఖ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ పూర్తిగా పోలీసుల పహరాలో ప్రశాంతంగా ముగిసింది. సమావేశం మొదలైన ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు సమావేశంలో ఎటువంటి అల్లర్లు, గొడవలు జరగకుండా అడుగడుగునా భారీ స్థాయిలో పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. నాలుగు రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ ఆర్.భాస్కరన్ ప్రత్యేక దృష్టి సారించారు. రెండు రోజుల క్రితం నుంచే జిల్లాలోని మహదేవపూర్, కాటారం, మహాముత్తారం, మల్హార్ తదితర మండలాలకు చెందిన కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని వదిలిపెట్టినట్లు తెలిసింది. భూపాలపల్లి, ములుగు, మహదేవపూర్ డీఎస్పీలు శ్రీనివాస్, దక్షిణామూర్తి, కేఆర్‌కే. ప్రసాద్ పర్యవేక్షణలో మొత్తం 15 మంది సీఐలు, 35 మంది ఎస్సైలు, మరో 250 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. సమావేశానికి హాజరైన వారిని మూడు ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించిన తర్వాత లోపలకు పంపించారు. సమావేశానికి ప్రజలు, వివిధ పార్టీల నాయకులు అధికంగా హాజరుకావటంతో పోలీసులే అదనంగా కుర్చీలు తెప్పించారు. సమావేశం ప్రారంభించిన అర గంటకే భారీ వర్షం రావటంతో సమావేశ హల్ బయట ఉన్న వందలాది మంది తడిసిపోయారు. అనంతరం బయట ఉన్న వారందరిని హాల్ లోకి అనుమతించారు. శ్రీధర్ బాబు మాట్లాడుతున్న సమయం పూర్తి కాకముందే మైక్ ఆఫ్‌చేయటంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. కలెక్టర్ జోక్యం చేసుకుని మరో 5 నిముషాల పాటు మాట్లాడే అవకశాన్ని కల్పించారు. ఒక దశలో ఇరువర్గాల కార్యకర్తల మధ్యలో అల్లర్లు జరుగుతాయనే ఉత్కంఠ నెలకొంది. ముగ్గురు డీఎస్పీలు పూర్తిగా వేదిక ముందుకు చేరుకుని ఎవరైతే అల్లర్లు చేయటానికి ప్రయత్నిస్తున్నారో వారిని అడ్డుకున్నారు. రెండు మూడు సార్లు వేదికపైకి వెల్లటానికి ప్రయత్నించిన వైకాపా జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ను కూడా పోలీసులు అడ్డుకున్నా తరువాత మాట్లాడే అవకాశాన్ని కలెక్టర్ కల్పించారు. ప్రశాంతంగా ప్రజాభిప్రాయ సేకరణ ముగియడంతో కలెక్టర్, ఎస్పీ, పోలీసు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.


నిరంతరం.. నిర్విరామం..!



● కేయూ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

● మెరుగైన న్యాక్ గ్రేడ్ సాధనకు కృషి

● 'న్యూస్‌టుడే'తో కేయూ ఉపకులపతి ఆచార్య సాయన్న



– న్యూస్‌టుడే, కేయూ క్యాంపస్

ఉన్నత విద్యాసంస్థల్లో అకడమిక్, రీసెర్చ్, అభివృద్ధి, విద్యానాణ్యతలపైన పరిశీలించి గ్రేడులను కేటాయించడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్)ను ఏర్పాటు చేసింది. ఈ కౌన్సిల్ నియమించిన బృందాలు దేశంలో న్యాక్ గుర్తింపును కోరుకునే ఉన్నత విద్యాసంస్థల్లో పర్యటించి నివేదికలు న్యాక్‌కు అందజేస్తాయి. కేయూ ఇప్పటికే 2003లో బీ+, 2009లో ఏ గ్రేడును సాధించింది. తిరిగి 8 ఏళ్ల తర్వాత ముచ్చటగా మూడోసారి కేయూలో ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు న్యాక్ బృందం పర్యటించనుంది. కేయూ ఉపకులపతిగా ఆచార్య సాయన్న బాధ్యతలు చేపట్టాక మొదటిసారి న్యాక్ బృందం పర్యటించనున్న నేపథ్యంలో గత రెండు నెలలుగా కేయూ ముస్తాబవుతోంది. ఇప్పుడున్న గ్రేడుకంటే మెరుగైన గ్రేడును సాధించడం కోసం కేయూలోని అన్ని వర్గాలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కేయూ ఉపకులపతితో "న్యూస్‌టుడే" ప్రత్యేక ఇంటర్వ్యూ చేసింది. న్యాక్ వచ్చి పోయిన తర్వాత కూడా అభివృద్ధి పనులు కొనసాగుతాయని, ఆ ప్రక్రియ నిరంతరం ఉంటుందని అన్నారు. తనకు ఇంకా 23 నెలల సమయం ఉందని, అప్పటి వరకు కేయూను అకడమిక్, పరిశోధనా, అభివృద్ధి వైపు తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

న్యూస్‌టుడే : న్యాక్‌లో 'ఏప్లస్' గ్రేడు వస్తుందని అనుకుంటున్నారా?

వీసీ : అందుకోసం అన్ని వర్గాలను సమీకరించాం. అందరూ ఏకమై కేయూ మరింత మంచి గ్రేడు సాధించాలని కృషి చేస్తున్నారు. మెరుగైన గ్రేడు రావాలని కాంక్షిస్తున్నాం. వస్తే సంతోషం. మంచి గ్రేడే వస్తుందనుకుంటున్నాం.

న్యూ : కేయూలో అధ్యాపకుల కొరత గ్రేడుకు ఆటంకమా?

వీసీ : అలాంటిదేమి లేదు. కొరతను అధిగమించాం. రెగ్యులర్ అధ్యాపకుల స్థానాల్లో ఒప్పంద, తాత్కాలిక అధ్యాపకులను నియమించాం. రాష్ట్ర ప్రభుత్వం కూడా 136 అధ్యాపకుల ఉద్యోగాలను భర్తీ చేయడానికి అనుమతించింది. ఇందులో 125 సహాయ, 11 సహ ఆచార్యుల ఉద్యోగాలు ఉన్నాయి. వీలైనంత త్వరగా ఉద్యోగాలను భర్తీ చేస్తాం.

న్యూ : పీహెచ్‌డీ ప్రవేశాల్లో జాప్యం ఎందుకు జరుగుతుంది?

వీసీ : పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కొన్ని తప్పులు దొర్లాయి. కొందరికి అన్యాయం జరిగిందనే విషయాన్ని గుర్తించాం. ఎవరికీ అన్యాయం జరగొద్దనే ఉద్దేశంతో అన్ని కోర్సుల ఫలితాలను కేయూ వెబ్‌సైట్‌లో పెట్టి అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరించాం. మరోసారి తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఆ ఫలితాలు కూడా కొలిక్కి వచ్చాయి. వచ్చే నెల రెండోవారం ప్రవేశాల ప్రక్రియ మొదలవుతుంది.

ముఖాముఖి

న్యూ : పలు డిగ్రీ, పీజీ, వృత్తి విద్యా కోర్సుల పరీక్షల్లో అంతర్గత మార్కులను పంపించడంలో పలు కళాశాలలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, ఫలితంగా విద్యార్థులు రోజూ పరీక్షల విభాగాల చుట్టు తిరగాల్సి వస్తోందని ఆరోపణలున్నాయి? ఏమంటారు?

వీసీ : ఇందులో కొంత వాస్తవముంది. పరీక్షల అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. నిబంధనలు పాటించని కళాశాలలను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటాం. అప్పుడు కూడా దారికి రాకుంటే ఫలితాలను నిలిపివేస్తాం. విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఇప్పటికే దొర్లిన తప్పులను సవరిస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తాం. ఇందుకోసం సంబంధిత అధికారులను అప్రమత్తం చేశాం.

న్యూ : ఏమైన కొత్త కోర్సులను ప్రవేశపెడతారా?

వీసీ : ఈ విద్యాసంవత్సరానికి ఏంలేవు. సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. వచ్చే విద్యాసంవత్సరంలో ఉపాధి అధికంగా ఉంటే కోర్సులు ప్రవేశపెట్టడానికి కార్యాచరణ రూపొందిస్తున్నాం.

న్యూ : అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తుందనే ఆరోపణలున్నాయి? ఎలా స్పందించారు?

వీసీ : ఇందులో వాస్తవం లేదు. అధికారులు నిరంతరం పనుల తీరును పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి నాణ్యత లోపించిన వెంటనే చర్యలు చేపడుతున్నాం.

న్యూ : అభివృద్ధి పనులకు ఎన్ని నిధులు కేటాయించారు?

వీసీ : కేయూలో న్యాక్ పర్యటన సందర్భంలోనే కాకుండా మిగతా సమయాల్లో కూడా అభివృద్ధి పనులు కొనసాగుతాయి. ఇది నిరంతర ప్రక్రియ. కేయూ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ ఏడాది రూ. 50 కోట్లు కేటాయించింది. దశల వారీగా ఆ నిధులు విడుదలవుతాయి. వీటితో కేయూలో అన్ని విభాగాల్లో, కళాశాలల్లో అభివృద్ధి పనులు చేపడుతాం. ప్రతస్తుతం రూ. 3 కోట్లతో పనులు జరుగుతున్నాయి. వీటితో మౌలిక వసతుల కల్పన, అంతర్గత రహదారుల విస్తరణ లాంటి పనులు చేస్తున్నాం.

న్యూ : కేయూ 21 స్నాతకోత్సవం ఎప్పుడుంటుంది?

వీసీ : గత నెలలో జరగాల్సిన 21వ స్నాతకోత్సవం అనివార్య కారణాలతో వాయిదా వేయాల్సి వచ్చింది. మళ్లీ నిర్వహించడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. న్యాక్ పర్యటన తర్వాత స్నాతకోత్సవం నిర్వహణపై దృష్టి పెడతాం. గవర్నర్‌ను సంప్రదించిన తర్వాత షెడ్యూల్‌ను ప్రకటిస్తాం. త్వరలో జరుగుతుంది.

న్యూ : కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రమాణాల పెంపునకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

వీసీ : రెగ్యులర్ తరగతుల బోధన జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలను నిర్వహిస్తాం. సీబీసీఎస్, సెమిస్టర్ విధానాన్ని సమర్థంగా అమలుచేస్తాం. అన్ని విభాగాల్లో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచడం కోసం బయోమెట్రిక్ విధానాన్ని పకడ్బందీగా పాటిస్తాం. సకాలంలో ఫలితాలు ఇస్తాం.

న్యూ : సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సుల విద్యార్థులకు వసతి కల్పిస్తారా?

వీసీ : కేయూ వసతిగృహాల్లో ఉన్న కెపాసిటీని దృష్టిలో ఉంచుకొని వసతి కల్పిస్తున్నాం. ఇందులో రెండో సంవత్సరం విద్యార్థులకు వసతి కల్పించాం. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వసతి కల్పించడం కష్టం. ఈ విషయాన్ని ప్రవేశాల సందర్భంలోనే విద్యార్థులకు సమాచారాన్ని ఇచ్చాం.

కనీస వేతనాల కోసం ఐక్య ఉద్యమం

● సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు



మాట్లాడుతున్న సాయిబాబు



హాజరైన సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు

ఎక్సైజ్‌కాలనీ, న్యూస్‌టుడే: పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని సెప్టెంబరు 19 నుంచి సమ్మెకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సాయిబాబు పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు హన్మకొండ కళ్యాణి ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్ర మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చి మూడేళ్లు పూర్తయినా కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల జీవో విడుదల చేయాలేదన్నారు. వారి సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తామని చెప్పి ఇప్పటి వరకూ చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెరాస ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల ఉద్యోగ భద్రతపై తెరాస ప్రభుత్వం ప్రచార ఆర్భాటం తప్ప ఆచరణలో కనిపించడంలేదన్నారు. కార్మికుల వేతనాలు పెంచకుండా పెరిగే ధరలను అదుపు చేయకపోవడంతో అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కోటికిపైగా కార్మికులు వివిధ కంపెనీలు సంస్థలలో పని చేస్తున్నారని వీరందరూ సమ్మెకు మద్దతుగా ఉండాలని కోరారు. తెరాస ప్రభుత్వం పేదలకు ఏం చేయలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు ఆర్.సుధాభాస్కర్, పాలడుగు భాస్కర్, ఎన్.రమా, జయలక్ష్మి, జె.వెంకటేశ్, యాదనాయక్, రాములు, వీఎస్ రావు, కిరణ్, కోటం రాజు, బి.మధు, మల్లికార్జున్, రాగుల రమేశ్, టి.ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్చరీ క్రీడాకారిణికి సన్మానం



శారదను సన్మానిస్తున్న గ్రామస్థులు

కల్లెడ(పర్వతగిరి), న్యూస్‌టుడే: ప్రపంచ పోలీసు ఆర్చరీ పోటీల్లో ప్రతిభ కనబర్చి మూడు పతకాలు సాధించిన వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడకు చెందిన వేమునూరి శారదను శనివారం స్వగ్రామంలో ఘనంగా సన్మానించారు. సర్పంచి చిన్నపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్థులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ మారుమూల పల్లెలో నిరుపేద కుటుంబంలో జన్మించిన శారద పట్టుదలతో ఇటీవల అమెరికాలో నిర్వహించిన ప్రపంచ పోలీస్ ఆర్చరీ పోటీల్లో రెండు స్వర్ణ, ఒక కాంస్య పతకాలు సాధించడం దేశానికే గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరెన్నో పోటీల్లో రాణించి మంచి పేరు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.



హాజరైన శిక్షణ కానిస్టేబుళ్లు



మాట్లాడుతున్నసీపీ సుధీర్‌బాబు

ప్రజలతో మర్యాదగా మెదలాలి

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: సమాజంలోని ప్రజలతో మర్యాదగా ప్రవర్తిస్తూ సమన్వయంతో వినాయక నవరాత్రుల విధులు నిర్వర్తించాలని శిక్షణ కానిస్టేబుళ్లకు వరంగల్ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో రాబోయే గణేశ్ నవరాత్రులు, నిమజ్జనం కార్యక్రమానికి విధులు నిర్వర్తించేందుకు మమూనూర్ పోలీసు ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ పొందుతున్న 547 మంది కానిస్టేబుళ్లకు కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో రాణి రుద్రమాదేవి ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. సుధీర్‌బాబు మాట్లాడుతూ.. కమిషనరేట్ పరిధిలో అనవరాత్రుల మండపాల్లో సీనియర్ పోలీస్ అధికారులతో కలిసి విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీ వేణుగోపాల్‌రావు, ఏసీపీలు మురళీధర్, చైతన్యకుమార్, జనార్దన్, శోభన్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్, ఆర్ఐ నాగయ్య ఆర్ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

జనగామ

వెల్దండకు చేరిన శ్రీరామరథం

నర్మెట్ట, న్యూస్‌టుడే: అయోధ్యలో రామమందిరం నిర్మించాలని విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో అయోధ్యనుంచి ప్రారంభమైన శ్రీరామరథం శనివారం వెల్దండ గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ప్రజలు రథానికి మంగళహారతులతో స్వాగతం పలికారు. రథం ప్రముఖ్ శ్రీశైలం, రథసారథి రమేశ్, రామానుజందాస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

ఆలీంపూర్(బచ్చన్నపేట), న్యూస్‌టుడే: చిన్నారులకు తట్టు, రూబెల్లా నివారణ టీకాలను పంపిణీ చేయాలని ఆలీంపూర్ సర్పంచి నరెడ్ల బాల్‌రెడ్డి అన్నారు. స్థానిక యూపీఎస్ పాఠశాలను శనివారం ఆయన ఎంపీటీసీ సభ్యురాలు దాసారం అరుణ కలిసి పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు యాదయ్య, కోటి, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం పట్టదా?

✧ వీధులు బురదమయం

✧ శుభ్రం చేయని నీటి ట్యాంకులు

✧ విషజ్వరాలతో గ్రామస్థుల ఇబ్బందులు

వెల్దండ(నర్మెట్ట), న్యూస్‌టుడే: నర్మెట్ట మండలం వెల్దండ గ్రామంలో అధ్వాన పారిశుద్ధ్యంతో పలువురు గ్రామస్థులు మంచం పట్టారు. వీధులు బురదమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది నుంచి పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో గ్రామంలో చెత్తాచెదారం, మురుగు పేరుకుపోయాయి. గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో వీధులన్నీ అపరిశుభ్రంగా మారాయి. దీంతో పలువురు విష జ్వరాల బారీన పడుతున్నారు. ఇటీవల ఒకరు డెంగీతో మరణించారు. ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కార చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



బురద వీధుల్లో నాట్లు వేసి నిరసన తెలియజేస్తున్న గ్రామస్థులు

* **అధ్వానం..**

వెల్దండలో సుమారు 3,300 జనాభా ఉంది. పది వార్డులతో పంచాయతీ పాలకవర్గం కొనసాగుతుంది. రక్షిత తాగునీరు అందజేసేందుకు సుమారు 15 సంవత్సరాల కిందట పాఠశాల సమీపంలో నీటి ట్యాంకును నిర్మించారు. నిర్మించిన కొద్ది రోజులకే ఇనుప చువ్వలతో ఏర్పాటు చేసిన నిచ్చెన విరిగిపోయింది. దీంతో అప్పటి నుంచి ట్యాంకును శుభ్రం చేయడం లేదు. గ్రామంలో ఏ వీధి చూసిన మురుగుతో అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షానికే కాలు బయట పెట్టలేని పరిస్థితి నెలకొంది. గ్రామానికి చెందిన రావుల మహేందర్‌రెడ్డి(42) ఈ నెల 24న డెంగీతో మరణించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



2వ వార్డులో వీధి దుస్థితి..

దోమలతో అవస్థలు: దామెర లలిత



దోమలు వృద్ధి చెందడంతో పలువురు విషజ్వరాల బారీన పడుతున్నారు. డెంగీ అనే భయంతో గ్రామస్థులంతా పట్టణ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి.

ఇళ్లల్లో ఉండలేకపోతున్నాం: కె.వెంకటేశ్



ఇళ్ల ముందు నీటి నిల్వతో దోమల ఉద్ధృతి పెరిగిపోయింది. రాత్రి సమయంలో ఇళ్లల్లో ఉండలేకపోతున్నాం. మురుగు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి. పలువురు జ్వరాలతో బాధపడుతున్నందున, వైద్యశిబిరం ఏర్పాటు చేయాలి.

మధ్యాహ్న భోజన పరిశీలన

చౌడారం(జనగామ రూరల్), న్యూస్‌టుడే: చౌడారం మోడల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలును మండల, గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు శనివారం పరిశీలించారు. మెనూ పాటించకపోవడంపై వస్తున్న ఆరోపణలపై నిజ, నిజాలు తెలుసుకునేందుకు ఎంపీపీ యాదగిరి, ఎంపీడీవో ఎండీ. హాషీం, ఎంఈవో బద్రుద్దీన్, సర్పంచి సలేంద్రి కొమురయ్య, ఎంపీటీసీ దూడల సిద్దయ్య పాఠశాలకు చేరుకొని వంటలను పరిశీలించారు. మెనూ పాటిస్తున్నారా? లేదా? అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రోజూ పప్పునే వడ్డిస్తున్నారని, తాగునీటి సౌకర్యం లేదని విద్యార్థులు తెలిపారు. ప్రిన్సిపల్ సెలవులో ఉండడంతో ఇన్‌ఛార్జి ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పొంతనలేని సమాధానాలు చెప్పడంపై అధికారులు, ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్‌లో నిల్వగా బియ్యం 7.50 క్వింటాళ్లు ఉండాల్సి ఉండగా, 5.50 క్వింటాళ్లు మాత్రమే ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. మెనూ పాటించకపోవడం, విద్యార్థుల ఇబ్బందులపై కలెక్టర్, డీఈవోకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

డీపీవో విచారణ

మరిగడి(జనగామ రూరల్), న్యూస్‌టుడే: మరిగడి గ్రామ సర్పంచి ఎడ్ల సరితపై గ్రామ యువకులు చేసిన ఫిర్యాదుపై డీపీవో రవికుమార్ శనివారం విచారణ చేపట్టారు. ఈనెల 7న ప్రజావాణిలో గ్రామంలో సమస్యలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులు, తాగునీటి సమస్య, గ్రామ సభలకు హాజరు కాకపోవడం, స్థానికంగా నివాసం ఉండడం లేదని యువకులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీవో రవికుమార్ శనివారం గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. పలువురితో మాట్లాడి వివరాలు సేకరించారు. పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు పి. చిరంజీవి, రవికుమార్, తిరుపతి, శ్రీకాంత్, సంపత్ తదితరులు లిఖితపూర్వకంగా డీపీవోకు వివరించారు. ఈ విషయంపై అధికారులతో డీపీవో అక్కడి నుంచే ఫోన్‌లో మాట్లాడి సమస్యలు తీర్చాలని ఆదేశించారు. గ్రామ సభల తీర్మానాలు, సమావేశ పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. ఈవోపీఆర్‌డీ కతలప్ప, కార్యదర్శి సాంబయ్య, డీపీవో కార్యాలయ సిబ్బంది సంపత్‌కుమార్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

చేర్యాల, న్యూస్‌టుడే: సెప్టెంబరు 1న పింఛన్ విద్రోహ దినంగా పాటిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమ గోడ పత్రికలను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు బి. బాల్‌రెడ్డి, పి. చంద్రం, డి. కిష్టయ్య, బి. శ్రీనివాస్ రెడ్డి, కోడిపల్లి ప్రశాంత్‌కుమార్, దామోదర్, బి. చంద్రారెడ్డి, ఎ. సిద్దయ్య, ఎం. మల్లేశం, కుమారస్వామి, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చేర్యాలలో గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు

మద్దూరు, న్యూస్‌టుడే: సీపీఎస్‌ను రద్దు చేయాలని వచ్చే నెల 1న జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్. యాదగిరి అన్నారు. స్థానికంగా శనివారం నిర్వహించిన సంఘం ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం మండల అధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి జి. శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈనెల 28న పట్టణంలోని కలెక్టరేట్ ఎదుట టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలో శనివారం ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కరపత్రాల ఆవిష్కరణలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, నాయకులు సుధీర్‌రెడ్డి, అశోక్, విజయశ్రీ, రజిని, మరియా, రాధిక, హసీనాబీ, అనూష తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

జనగామ రూరల్, న్యూస్‌టుడే: తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పని చేస్తున్న మండల స్థాయి ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. స్థానిక డీఆర్‌డీఏ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 11వ రోజుకు చేరింది. ఈ సమ్మెనుద్దేశించి ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 10 ఏళ్లకు పైగా తాము చాలిచాలని వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. సరిత, అరుణ్‌కుమార్, మహేందర్, జ్యోతి, శివారెడ్డి పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

బుడగ జంగాల యూత్ కమిటీ ఎన్నిక

చేర్యాల, న్యూస్‌టుడే: బచ్చన్నపేట మండలకేంద్రంలో శనివారం బుడగ జంగాల మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు పస్తం మహేశ్ ఈ విషయాన్ని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా సిరిగిరి సారంగపాణి, ఉపాధ్యక్షులుగా సరిపాటి భీమయ్య, వానరాణి సత్తయ్య, కార్యదర్శిగా పస్తం అయిలయ్య, కోశాధికారిగా మోతె బంగారు, సలహాదారులు, కార్యవర్గ సభ్యులు మధుప్రసాద్, కర్ణాకర్, రవీందర్, లక్ష్మినారాయణ, సారయ్య, మహేందర్ తదితరులు ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ

చేర్యాల, న్యూస్‌టుడే: దున్న దాడితో మృతి చెందిన బచ్చన్నపేట మండలం ఆలీంపూర్ గ్రామానికి చెందిన పకాల సాయిలు కుటుంబసభ్యులను శనివారం పులువరు పరామర్శించారు. సామాజిక సేవా కార్యకర్త మొక్కెర తిరుపతిరెడ్డి, సర్పంచి నరెడ్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు దాసారం అరుణ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు. తిరుపతిరెడ్డి రూ. 5వేలు, గ్రామస్థులు తలాకొంత విరాళాలు అందజేసి రూ. 3,500 అందజేశారు.

'కాల్వల ద్వారానే చెరువులు నింపాలి'

చేర్యాల, న్యూస్‌టుడే: దేవాదుల ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్ కాల్వల ద్వారా బచ్చన్నపేట మండలంలోని చెరువులను నింపాలని సీపీఎం మండల కార్యదర్శి గొల్లపల్లి బాపురెడ్డి అన్నారు. చిన్నరాంచర్ల శివారు మొండికుంట వద్ద ఉన్న కాల్వను శనివారం పార్టీ నాయకులు పరిశీలించారు. కాల్వల ద్వారా చెరువులను నింపి సాగునీటి సమస్య తీర్చాలని కోరారు. బెల్లకొండ వెంకటేశ్, మల్లయ్య, రాంరెడ్డి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ల మండల కమిటీ ఎన్నిక

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: ఆటోడ్రైవర్ల సంఘం జనగామ మండల కమిటీని శుక్రవారం స్థానిక ప్రిస్టన్ మైదానంలో ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా బాల్నె కిష్టయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా దిలీప్, సోనబోయిన సంజీవ సోడబోయిన పరశురాములు, ప్రధాన కార్యదర్శిగా కుర్రెంల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులుగా గడ్డం రాంమూర్తి, గోనెల మల్లేశ్, కంత్రి రాజు, కోశాధికారిగా నామాల భాస్కర్‌గౌడ్, ఆర్గనైజర్‌గా మహ్మద్ బషీర్, కార్యవర్గ సభ్యులుగా దామెర మధు, చెన్నూరి సత్తయ్య, బిక్క మల్లేశ్, కూరాకుల రాజు, మల్గ మహేందర్ ఎన్నికయ్యారు. జిల్లా అడ్‌హక్ కమిటీ కన్వీనర్ జెరిపోతుల కుమార్, కోకన్వీనర్లు బుచ్చయ్య, గట్టయ్య, మోహన్, ప్రసాద్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంచి గ్రంథాలయాల ఏర్పాటు

పసరమడ్ల, చీటకోడూరు(జనగామ రూరల్), న్యూస్‌టుడే: పసరమడ్ల, చీటకోడూరు గ్రామాల్లో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో సంచి గ్రంథాలయాలను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ గ్రంథాలయాలలో దేశభక్తులు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులు, దేశానికి సంబంధించిన శాస్త్రవేత్తలు, ప్రముఖ కవులు, స్వాతంత్ర్య సమర యోధులు, ఆదర్శ పురుషుల జీవిత చరిత్రలను చిన్నారులకు అర్థమయ్యే భాషలో వివరించేలా పుస్తకాలను ఏర్పాటు చేశారు. ఈ గ్రంథాలయాలను పిల్లలే నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈ పుస్తకాలను ఉపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్, కడారి పండరీనాథ్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారు. వివేకానంద సేవా సమితి మేకల బాలసిద్దయ్య, కార్యనిర్వాహక సభ్యులు శేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

భాజపాలో పలువురి చేరిక

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: రఘునాథపల్లి మండలం నుంచి వివిధ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు శనివారం భాజపాలో చేరారు. పార్టీలో నూతనంగా చేరిన వారికి జిల్లా అధ్యక్షుడు కేవీఎల్ఎన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. నాయకులు దుబ్బాక పరశురాములు, మర్యాల చంద్రారెడ్డి, మర్యాల మోహన్‌రెడ్డి, సింగపురం భిక్షపతి, గజ్జెల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనగామ

తహసీల్దార్ ఎదుట బైండోవర్

తరిగొప్పుల, న్యూస్‌టుడే: తరిగొప్పుల మండలం అబ్దుల్‌నాగారం గ్రామానికి చెందిన భూక్య బాలమ్మను శనివారం స్థానిక తహసీల్దార్ మహ్మద్ సలీం ఎదుట శనివారం బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై గంగాబాయి మాట్లాడుతూ గుడుంబా తయారుచేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఎస్సై అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

జనగామ, జనగామ అర్బన్, జనగామ రూరల్, బచ్చన్నపేట, చేర్యాల, మద్దూరు, తరిగొప్పుల, నర్మెట్ట, న్యూస్‌టుడే: వినాయక నవరాత్రి ఉత్సవాలు జనగామలో వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం ఇళ్లల్లో వినాయక చవితి పర్వదినాన్ని నిర్వహించిన అనంతరం ప్రత్యేక వాహనాల్లో స్వామివారిని ఊరేగించి వేదికలపై ప్రతిష్ఠించారు. నిర్వాహక కమిటీల ప్రతినిధులు, ఆయా వార్డుల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు నిర్వాహకులు, వివిధ వర్గాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాల్ని ఏర్పాటు చేసి సూచనలు చేశారు. జనగామ మండలం పెంబర్తి, యశ్వంతాపూర్, వడ్లకొండ, గానుగుపహాడ్, వెంకిర్యాల, అడవికేశ్వాపూర్, పసరమడ్ల, పెద్దపహాడ్, చీటకోడూరు, ఓబుల్‌కేశ్వాపూర్, మరిగడి, చౌడారం, శామీర్‌పేట, ఎర్రగొల్లపహాడ్ గ్రామాల్లో వాడ, వాడన వినాయక విగ్రహాలను నెలకొల్పి ప్రత్యేక పూజలు చేపట్టారు. తరిగొప్పుల, అంకుషాపూర్, అబ్దుల్‌నాగారం, నర్సాపూర్, పోతారం, సోలిపురం తదితర గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. నర్మెట్ట, వెల్దండ, అమ్మపురం, మచ్చుపహాడ్, మల్కాపేట, బొమ్మకూర్ తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, బచ్చన్నపేట మండలాల్లో పలు గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించారు.

మట్టి విగ్రహాల పంపిణీ

చేర్యాల, న్యూస్‌టుడే: స్థానిక జగదాంబ క్లాత్ స్టోర్ సహకారంతో బచ్చన్నపేట మండలం కట్కూరు జడ్పీఎస్ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను గత నాలుగేళ్లుగా ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది స్థానిక పాత బస్టాండు వద్ద శుక్రవారం ఉదయం ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ చేతుల మీదుగా 400 విగ్రహాలను గ్రామస్థులకు పంపిణీ చేసినట్లు దాతలు తెలిపారు. కట్కూరు సర్పంచి టేకులపల్లి సుగుణ, దాత నలుమాసు లక్ష్మయ్య, కట్కూరు జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు గంగం దామోదర్, చేర్యాల ఉపసర్పంచి కొండయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

జనగామ, న్యూస్‌టుడే: విజయవాడ హనుమాన్ జంక్షన్ వద్ద ప్రత్యేకంగా తయారు చేయించి, తెప్పించి ఆర్యవైశ్యసంఘం, లయన్స్‌క్లబ్ జనగామ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ జనగామ అధ్యక్షుడు జి.ప్రమోద్‌కుమార్, కార్యదర్శి బి.భిక్షపతి, కోశాధికారి కె.సురేశ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో దాతలు పన్నీరుసిద్దయ్య, పుల్లూరిచందు, గట్టువెంకన్న, బెల్దెఅంజయ్య, బెల్దె శ్రీధర్, నంగునూరి లక్ష్మీనారాయణ, రామినిశివుడు సహకారంతో తెప్పించిన విగ్రహాలను పంపిణీ చేశారు. వివిధ సంఘాల ప్రతినిధులు కె.అంజయ్య, పి.గోపయ్య, బైరిబాబు, వి.మల్లారెడ్డి, రాధాకృష్ణ, ఎం.హరీశ్ ఎం.అశోక్, కౌన్సిలర్లు పి.రాధిక, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. డీసీపీ వెంకన్న, ఏసీపీ పద్మనాభరెడ్డిలు ఆర్యవైశ్యసంఘం ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై అభినందించారు.



తరిగొప్పులలో మట్టి వినాయక విగ్రహం వద్ద వినాయక పూజలు

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో 11 వార్డులో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎక్కలదేవి మోహనకృష్ణభార్గవ మాట్లాడుతూ వినాయక ఉత్సవాల్లో కేవలం భక్తి మాత్రమే కాకుండా పర్యావరణాన్ని రక్షించుకోవాలనే సంకల్పం కూడా ఉండాలని అన్నారు. 11వ వార్డు కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, పోపా అధ్యక్షుడు నల్ల ఆంజనేయులు, 11వ వార్డు పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ఎక్కలదేవి చిదంబరం తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ విద్యార్థి పరిషత్తు(టీజీవీపీ) ఆధ్వర్యంలో పట్టణంలోని 9వ వార్డులో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. టీజీవీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గన్ను కార్తీక్, నాయకులు బండి రాకేశ్, కౌశిక్, వినయ్, పవన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ మిలీనియం ఆధ్వర్యంలో నెహ్రూపార్కు వద్ద శుక్రవారం 108 వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ మిలీనియం జోన్ అధ్యక్షుడు గందమల్ల భిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్లబ్ అధ్యక్షుడు కర్రె శ్రీనివాస్, కార్యదర్శి గోపగోని సుగుణాకర్, కోశాధికారి యాట వెంకటేశ్వర్లు, ప్రతినిధులు నర్సింహులు, చింతల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



చేర్యాలలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దాతలు



జనగామలో మట్టివినాయక విగ్రహాల పంపిణీ..

సర్వాయి పాపన్న జయంతి



ముస్త్యాలలో పాపన్న జయంతి సందర్భంగా నినాదాలు చేస్తున్న గౌడ కులస్థులు

చేర్యాల, న్యూస్‌టుడే: సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని గౌడ సంఘం ప్రతినిధులు శనివారం పలు గ్రామాల్లో నిర్వహించారు. చేర్యాల మండలంలోని దొమ్మాట, ముస్త్యాల గ్రామాల్లో గౌడ సంఘాల ప్రతినిధులు తాళ్లపల్లి లింగం, బొల్గం సత్యనారాయణగౌడ్, మాచర్ల ఆంజనేయులుగౌడ్‌ల ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెరాస బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకరి మల్లేశం, సర్వాయి పాపన్న గౌడ సంఘం సిద్దిపేట జిల్లా కన్వీనరు ముత్యం నర్సింహులుగౌడ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎంపీటీసీ సభ్యులు రవిచందర్, బొల్గం రామస్వామి, మేర్గు కృష్ణ, శ్రీనివాస్, ఆకుల కనకయ్య, అంబాల నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగ విద్యతో సంపూర్ణ అవగాహన

చంపక్‌హిల్స్(జనగామ రూరల్), న్యూస్‌టుడే: విద్యార్థులు పరిశోధనలపై పూర్తి స్థాయిలో పట్టు సాధించేందుకు ప్రయోగ విద్య దోహదపడతాయని కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్ పురుషోత్తంరావు అన్నారు. జనగామ మండలం పసరమడ్ల గ్రామ శివారు పసరమడ్లలోని చంపక్‌హిల్స్‌లోని న్యూక్రియేషన్స్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు బోధించే సామాన్యశాస్త్ర ప్రయోగాలపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఐదు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భౌతిక, రసాయనిక, జీవశాస్త్రాల పాఠ్య పుస్తకాల్లోని ప్రయోగాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి విశ్రాంత ప్రొఫెసర్ పురుషోత్తంరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణపతి రజక సంఘం అధ్యక్షుడిగా శ్రీరాములు

గానుగుపహాడ్(జనగామ రూరల్), న్యూస్‌టుడే: గానుగుపహాడ్ గ్రామ గణపతి రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా బండి రాజుల శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆ సంఘం నూతన కమిటీని శుక్రవారం స్థానికంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బండిరాజుల ముత్తయ్య, కార్యదర్శిగా కాసర్ల శంకర్, ఉపాధ్యక్షుడిగా కాసర్ల రాములు, సహాయక కార్యదర్శిగా ఎదునూరి రాములు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు బి.నర్సయ్య, బి.వెంకటయ్య, బి.బుచ్చిరాములు, ఎదునూరి సిద్ధిరాములు, బి.నాగరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

'కస్తూర్బా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి'

నర్మెట్ట, న్యూస్‌టుడే: కస్తూర్బా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య వేదిక ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు యాదవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పదో వేతన సవరణ ఆధారంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 28న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

'రక్షణ చర్యలు చేపట్టాలి'

ఐనాపూర్(చేర్యాల): కొమురవెల్లి మండలం ఐనాపూర్ శివారులోని తపాసుపల్లి రిజర్వాయరు కట్టపై పర్యాటకులకు ప్రమాదం పొంచి ఉందని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా కొమురవెల్లి మండల అధ్యక్షుడు పచ్చిమడ్ల స్వామి అన్నారు. ప్రమాకరంగా ఉన్న రిజర్వాయర్‌ను బీజేవైఎం నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయరు కట్ట మధ్యలో నిర్మించిన మత్తడి వద్ద రెండు చివర్లలో రక్షణ చర్యలు కరవయ్యాయని, పర్యాటకులు పడిపోయే ప్రమాదముందని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

తరిగొప్పుల, న్యూస్‌టుడే: ప్రభుత్వం స్వచ్ఛభారత్ పథకం కింద మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రజలు త్వరగా పూర్తి చేయాలని అంకుషాపూర్ సర్పంచ్ ఎర్రోజు భిక్షపతి అన్నారు. అంకుషాపూర్‌లో శనివారం వైస్ ఎంపీపీ నూకల క్రిష్ణమూర్తితో కలిసి నిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులకు ఆయన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ మరుగుదొడ్డి పూర్తయిన వెంటనే మొత్తం డబ్బులను చెక్కుల రూపంలో అందేలా చూస్తామన్నారు. ఉప సర్పంచి ముక్కెర బుచ్చిరాజు, పంచాయతీ కార్యదర్శి రవీందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

'ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి'

నర్మెట్ట, న్యూస్‌టుడే: గుడుంబా తయారీదారులకు పునరావాసం పథకం కింద ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎక్సైజ్ ఎస్సై పవన్ అన్నారు. హన్మంతాపూర్ గ్రామ శివారు అంజితండాలో శనివారం గుడుంబా తయారుచేసిన మానేసిన తేజావత్ సోమ్లాకు ప్రభుత్వం ఆర్థికసాయాన్ని అందజేసింది. రుణాన్ని సద్వినియోగం చేసుకున్న తీరును శనివారం ఎక్సైజ్ ఎస్సై పవన్ పరిశీలించారు. ఎక్సైజ్ కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, రాజిరెడ్డి, లచ్చన్న, రాజిరెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అమర వీరులకు నివాళి

బైరాన్‌పల్లి(మద్దూరు), న్యూస్‌టుడే: తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచార్య అన్నారు. బైరాన్‌పల్లిలోని ఎత్తైన అమరవీరుల బురుజు వద్ద శనివారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు ఇర్రి రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌తో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో వచ్చేనెల 1 నుంచి ఉద్యమ యాత్రను కొనసాగిస్తుందన్నారు. యాత్రలో భాగంగానే సెప్టెంబరు 4న ఆయన బైరాన్‌పల్లికి రానున్నట్లు తెలిపారు. నాయకులు రఘునందన్‌రావు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తంరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



బురుజు వద్ద నివాళులు అర్పిస్తున్న నేతలు

మదర్ థెరిసా జయంతి

చేర్యాల, న్యూస్‌టుడే: ప్రేమ, శాంతి, సేవకు నిర్వచనంగా నిలిచిన మదర్ థెరిసా జయంతిని చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, అధ్యాపకులు ఆమె సేవలను గుర్తుచేసి, యువత ఆమె చూపిన మార్గంలో పయనించాలని సూచించారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు పి.త్యాగయ్య, సీహెచ్.పల్లవి, డి.పుష్ప, పి.శారద, జి.సూర్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్కే సాదిక్ అలీ పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

బండ్లగూడెం(లింగాలఘనపురం), న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు అన్నారు. కస్తూర్బా బాలికల విద్యాలయంలో శనివారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఇతర రాష్ట్రాల్లో కేజీబీవీ ఉద్యోగులకు అధిక వేతనాలు ఇస్తున్నా రాష్ట్రంలో వెట్టి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 28న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి అశోక్, మండల బాధ్యులు సుధీర్‌రెడ్డి, సుజాత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

THE EENADU WAY CLASSIFIEDS

BUSINESS SERVICES

FOR SALE

స్కూల్ బిల్డింగ్, స్థలం అమ్మబడును. 1 1/2 ఎకరం స్థలం, 1600 sft బిల్డింగ్ అమ్మబడును. పత్తిపాక రోడ్, మహ-బాద్ సెల్: 9989214726, 9550575809.

PROFESSIONAL SERVIES

VAASTU

వాస్తుజగతంలో అద్భుతాలను సృష్టించిన వాస్తు ఎనర్జి- స్కానర్ & లేఖర్ యాంటినా ద్వారా వైజ్ఞానికంగా సరళ వాస్తు సలహాలను ఉచితంగా చెప్పబడును. 8500967548.

REAL ESTATE

FLAT FOR SALE

వరంగల్ 'O' City లో సిద్ధి వినాయక టవర్స్ నందు 402, 502, 503, 3 BHK ప్లాట్లు అమ్మకానికి కలవు. 9848936383, 9440171483.

PLOT FOR SALE

PRE-LUANCHING OFFER
hmda Approved Layout
Warangal Highway Facing
@Bhonagiri
Commercial & Residential Plots
* Gated Community
* Near Bhonagiri Bypass
* Proposed 100" Road as per HMDA Master Plan
* 100% Clear Title
Bank Loan Available
9948098676
8639301803

SHOP FOR SALE

రైల్వేస్టేషన్ నుండి 1 కిమీ కంకర్‌బోడ్ మెయిన్‌రోడ్ (100 Feet) మహబాద్ కమర్షియల్ Shops 2+ రెసిడెన్స్ అమ్మకమునకు కలదు. 100% వాస్తు (N/E Corner bit) రెండు సైడ్సు రోడ్డుగల bit 252 గజాలు. 9397612181, 9963639027.

HNK NIT Opp: మయూరి ఫంక్షన్ హాల్ దగ్గర ఓం శాంతి కిరాణం & జనరల్ స్టోర్స్, పిండిగిర్ని రన్నింగ్ కౌంటర్‌తో అమ్మబడును. 8520061452.

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర విల్లా ప్లాట్స్ & HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధర రూ॥ 24 లక్షలు. 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. ✆ 94947 29074.



JOBS

వరంగల్ చార్‌బౌళి నందు చక్రవర్తి క్లినిక్‌లో పనిచేయుటకు ఆయా & సిస్టర్స్ & మెడికల్ షాపు బాయ్స్ కావలెను. 9247340499, 9959210105.

AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Green Honda Offering Exchange Cars for Sale @ Reasonable Price, Tata Nano-2009, Hyundai Verna 2007, Maruthi Alto-2007, and Honda Demo Cars Also Available for Sales ✆ 7799914027

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Data Entry new projects available with good payout for long term contract. Office setup mandatory with min 5-8 systems ✆ 9849978524.

Business Opportunity in Education & E-Pay Seva Dist & Mandal Area wise 9052339052/ 8498963334/ 8498963335/ 8790439969

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

నాగేంద్ర కుటీరపరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మేడ్ & హైడ్రాలిక్ మిషన్స్ అమ్మకం. తయారైనవి కొంటాం, Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, వైజాగ్ ✆ 88850 99387. (నో ఛార్జెస్).

రూ. 25,000/- పెట్టుబడితో మంచి సంపాదన. స్కూల్స్, కాలేజిల్లో Health Project. జిల్లాలవారీగా ఫ్రాంఛైజీకి ఆహ్వానం. Meditrix, ✆ 7997584124/ 7893449208.

AYHC ఫార్మసీ ప్రొడక్ట్స్ అన్ని మెడికల్ షాప్స్‌కి సప్లై/ కలెక్షన్ కొరకు డిస్ట్రిబ్యూటర్స్, సూపర్ స్టాకిస్ట్ AP/TS అన్ని జిల్లాలో కావలెను మీ పెట్టుబడిపై 40% ఆదాయం 8500906282

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొత్త కాన్సెప్ట్‌తో సొంత ఇల్లు, కారు మరియు జీవితంలో ఆర్థికంగా స్థిరపడాలనుకునే వారికి స్వాగతం ✆ 9063446007/ 9121647479

FOR SALE

వరంగల్ కాశిబుగ్గ చౌరస్తాలో గల M.S.బ్రదర్స్ రెడిమేడ్ షోరూమ్ 3 ఫ్లోర్‌లలో గల ఫర్నిచర్ అమ్మబడును. 9396526555, 7993163634

HNK. చౌరస్తాలోని హోటల్ ఫర్నీచర్ అమ్మబడును. Cont: 9705864281.

BUILDING & CONSTRUCTION

SEPTIC TANK CLEANING

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు Cont: 9849145043, 9866584455.

BEAUTY CARE

WANTED

Wanted Dietician, Qual: Degree/P.G In Food & Nutrition, Experienced Or Fresher To Work In VLCC Karimnagar. Contact: 9030657517.

EDUCATION

B.Sc. (Agriculture) icar acredited low fee. Limited Seats. Ph.D. (Regular/Part Time) Cell: 79012 42909, 96761 18505.

కేవలము 2 1/2 నెల్లోనే ఇంటర్/ డిగ్రీ, బి.టెక్, ఎమ్.టెక్, MBA, M.Phil, P.hD పూర్తి. Eligible for Govt & Private Jobs. C/o. DSR కాలేజి. Hnk, Cell: 9346634381.

శ్రీ సాయితేజ ITI జనగామలో ఎలక్ట్రీషియన్ & డ్రాఫ్ట్‌మెన్ సివిల్ ట్రేడులలో సీట్లు కలవు. అడ్మిషన్లకు చివరి తేది: 28-8-17. వెంటనే సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి.

శ్రీ సాయి ఆదిత్య ITI జఫర్‌గడ్ రోడ్ (స్టే) ఘన్‌పూర్‌లో ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లో సీట్లు కలవు. అడ్మిషన్లకు చివరి తేది: 28-8-17. వెంటనే సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి.

కేవలము 2 1/2 నెల్లోనే ఇంటర్/ డిగ్రీ, బిటెక్, ఎంటెక్, MBA, M.Phil, P.hD. పూర్తి. Eligible for Govt. & Private Jobs. C/o. DSR కాలేజీ, HNK. Cell: 9346634381.

HOME TUTIONS

VI- X (State/ CBSE), IIT Foundation, Inter, Degree Mathematics. Exp- 23 yrs. # 7981794139, 9573749560.

Home Tutions for 10th, Intermediate, 1st and 2nd Year Mathematics by an experienced home tutor Cont: 9849561347.

Home Tutions: Especially Degree (Maths, Physics, Chemistry) & 6th to 10th, Inter, Sub: Maths, Physics, Chemistry, Telugu. # 7097536741, 9573226881.

FINANCIAL SERVICES

SHARES

సిద్ధి వినాయక్ షేర్ ట్రేడింగ్. మార్కెట్ స్థితి ఎలా ఉన్నప్పటికీ ప్రతి నెల 8% ఖచ్చితమైన రాబడితో రూ. 50000 నుండి పెట్టుబడి ప్రారంభం. అన్ని పెట్టుబడులకు లీగల్ అగ్రిమెంట్ కలదు. ఆఫీసు మాదాపూర్‌లో కలదు. 040-48517474/ 9176091791 కు కాల్ చేయండి. లేదా director@siddhiv-inayaktraders.in కు మెయిల్ చేయండి.

FOOD & RESTAURANTS

ఇగ్లు ఐస్‌క్రీమ్ వివాహ & శుభకార్యములకు ఐస్‌క్రీం హోల్‌సేల్ ధరలలో అమ్మబడును. సంప్ర॥ పోలం వేణుగోపాల్‌రెడ్డి 9849165892, 9849375236, అదాలత్.

CATERING SERVICES

బాల క్యాటరింగ్ సర్వీసెస్. అన్ని శుభకార్యములకు వంటలు & క్యాటరింగ్ చేయబడును. వెల్‌కమ్ ఫుడ్స్. మా ప్రత్యేకత హన్మకొండ వరంగల్. సెల్: 9395358002, 9346850482.

HEALTH CARE

Dr. Pilli Sambashiva Rao, Former Director of Health, Senior ENT & Head & Neck Surgeon. Aravinda Hospitals, Near Laxmi talkies, JPN Road, Warangal. 0870- 2426564.

PILES

★ **పైల్స్** & ఫిస్టులా, ఫిషర్ 99.9% సక్సెస్ for Ladies (ఆపరేషన్ లేకుండా) No Hospitalisation & No Complications సంప్ర॥ డా॥ జి. హేమలత, 9491819416, 9440428208.

HOME NEEDS

MOSQUITO SCREENS

దోమల నివారణకై అల్యూమినియం Mosquito డోర్ & విండోస్‌కు సరసమైన ధరలలో బిగించబడును. & న్యూ అల్యూమినియం బాత్‌రూం డోర్స్ అమ్మబడును. Sri Raghavendra Marketing. ప్రొ॥ కిషన్, 9849467379.

PEST CONTROL

చెదలు, బొద్దింకలు మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/9177567788.

INDUSTRY

MACHINERY FOR SALE

ప్లాస్టిక్ ఇంజక్షన్ మొల్డింగ్ మిషన్ 100 Tones కెపాసిటి గల మిషన్ అమ్మబడును. ✆ 9100720757

PROFESSIONAL SERVIES

ASTROLOGY

క్రొత్త ఇంటి ప్లానులు + స్టీల్ డిజైన్ + ఎలివేషన్ 100% వాస్తు రెస్పాన్సిబిలిటీ నాది అని వ్రాసిస్తున్న ఏకైక ప్లానర్ - ప్రకాష్ (గౌరు తిరుపతి రెడ్డి గారి శిష్యుడు) ✆ 9290282070.

VAASTU

గౌరువాస్తు ఇంజనీర్‌గా గౌరు తిరుపతిరెడ్డి గారి వద్ద శిష్యరికము పొంది వాస్తులో 30 సం॥ల అనుభవము కల్గిన K. జయరాములు హన్మకొండ వాస్తు సవరణలు, ప్లాన్స్‌కు సం॥ప్ర॥ 9676982162.

PERSONAL INTEREST CATEGORY

MODELING & FASHION DESIGNING

హన్మకొండలోని లిడియా ఫ్యాషన్ బొటిక్ నందు మహిళలకు ఫ్యాషన్ డిజైనింగ్ క్లాసెస్ నిర్వహించబడుచున్నవి. కోర్సు వివరాలకు సంప్ర॥ 9390112228.

REAL ESTATE

ఘట్‌కేసర్, శ్రీనిధి నెస్ట్, ఇంపీరియల్ పార్క్, కోజీపార్క్, పారడైజ్‌పార్క్, మనోరూప, వినూత్న, హరిహర్ష, ప్రైడ్‌హోమ్స్‌లలో ప్లాట్లు కొనబడును. Ph: 9849040195

FLAT FOR SALE

3-BHK Delux Apt. in Premnagar Colony, Naimnagar, Opp: Lane, KU 1st Gate 1620 Sq.Ft. Ready for Occupancy. Vaastu Complient. 9866773400.

Ready to Occupy Premium apartments for Sale at waddepally, Teachers colony-II, Cont: 9703228399.

HOUSE FOR SALE

2 Adjacent Independent RCC Old Houses 640 & 520 Sq.Yds H.No. 5-8-85 With All Amenities @ Lashkar Bazar Hanmakonda Warangal Opp: Gopi Krishna Residency Ph: 9121002691 For Sale

Medipally 133E/F 43L; Narapally 150E/F 45L; Peerjadiguda 167E/F 63L, 133W/F, 48L; 160N/F 60L. Dlx Houses.✆ 9059357008, 9440379452.

Prajay 2 BHK Indp Houses @ 22.54 L, Nr.Shamirpet @ Genome Valley Comp HMDA Approved Avail PMAY Binifits Upto 2.67 Lakhs Ph: 9885169696

ఇండిపెండెంట్ నూతన గృహములు 100 చ.గ. నుండి 300 చ.గ. లలో నిర్మించినవి HNKలో అమ్మకమునకు కలవు. సంప్ర॥ కన్సల్టెన్సీ. 9533243989.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఉప్పల్ బండ్లగుడ డిపో 200 Ft రోడ్‌లో విశాలవంతమైన వాతావరణంలో హౌజెస్, విల్లాస్ 80% బ్యాంక్ లోన్, 24L, 32L, 48L ✆ 7702192693.

ఘట్‌కేసర్, ఔషపూర్, వరంగల్‌హైవే ఫేసింగ్ HMDA అప్రూవుడ్ 29 లక్షలకే 150గ॥ ఇల్లు లక్ష రూ॥ బుకింగ్ 80% బ్యాంక్ లోన్ ఈ ఆఫర్ 10 మందికి మాత్రమే ✆ 9989943488

28లక్షల 50 వేలకే B.B.నగర్ దగ్గరలో HMDA గేటెడ్ కమ్యూనిటిలో 2BHKఇంట్లో A/c, T.V. ఫుల్ ఫర్నీష్డ్ మరియు ఓపెన్ ప్లాట్లు, విత్ బ్యాంక్‌లోన్. Ph: 9059959696

భూపాలపల్లి మోరంచపల్లిలో 400 గజాల విస్తీర్ణంలో విశాలంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇల్లు అమ్మబడును. విత్ ఫర్నీచర్ సంప్ర॥ 9553615697.

IT ఏరియాకు దగ్గరలో 150, 170, 200, 300 గజాల లేఅవుట్ వెంచర్‌లో ఇళ్ళు అమ్మబడును. ఇంజనీరింగ్, ప్లానింగ్, 100% వాస్తు. సంప్ర॥ 9177792143, 8142891119.

ప్రధాన ఏరియాలో ఇంటితో సహా 451 చ.గ. భూమి అమ్మకానికి కలదు. బ్రోకర్లు/ ఏజెంట్లు అనుమతించబడరు. నిజమైన పార్టీ సంప్రదించండి: 9030614149

ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. తూర్పు మరియు పడమర ముఖ ద్వారం కల్గిన ఫాల్ సీలింగ్, పుట్టి కలర్స్ వేసి ఉన్న రెండు రోడ్లు కల్గిన 157 గ॥లు కలవి. KVS ఫంక్షన్ హాల్ ఎదురు వీధి, తిలక్ రోడ్, Wgl. 7780743286.

హంటర్ రోడ్, న్యూ శాయంపేటలోని సుభాష్ బొమ్మ దగ్గర 100 గ॥లలో ఇల్లు మరియు అల్లూరి కాలేజీ వెనకాల సుమారుగా 230 గ॥ North అమ్మకమునకు కలవు. సం॥ ZP Ramesh, 9949913203, 9618341182.

పాపయ్యపేట చమన్‌లో 30 గజాలలో గ్రౌండ్ & I ఫ్లోర్ RCC బిల్డింగ్ ధర 15 లక్షలు, రామన్నపేటలో 70 గజాలు RCC ధర 20 లక్షలు అమ్మబడును. 7989511336.

PLOT FOR SALE

For Sale 335 Sq.Yards Residential Plot East Facing Back Side of Kakatiya University Campus Hanmakonda. Ph: 9640245501/ 9160250838

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

Just Pay 2 Lakhs Only HMDA Approved Layout Open Plots & 21 Lakhs Houses @ Aushapura, Ghatkesar Highway Facing, Bank Loans 85% ✆ 9949444848/ 9573743652

హైద్రాబాద్, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట, తారామతిపేట, కుంట్లూరు, అబ్దుల్లాపూర్ బాటసింగారం కోహెడల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9110731866/ 9959418021/ 9700663584

వరంగల్ హైవే ఘట్‌కేసర్ NFC నగర్ దగ్గరలో & భువనగిరి న్యూ కలెక్టర్ ఆఫీస్ దగ్గరలో తక్కువ బడ్జెట్‌లో HMDA రెసి॥ ప్లాట్స్, విత్ బ్యాంక్ లోన్‌తో. Ph: 9618681226/ 9391931199

HNK రెడ్డిపురం Canal క్రింద 127 గ॥ South ఫేస్ గల ప్లాట్ అమ్మబడును. (No Brokers) Clear Title. 8008709880, 9963360438.

Aushapur(Ghatkesar) Vill, 0.3 K.m From Wgl - Hyd main Rd manorupa medows Pl No 150, 267 W/F ✆ 9502028978, 9849050413.

యాదగిరిగుట్ట నుండి 3Km దూరంలో పెద్ద కందుకూరులో తక్కువ ధరలో ప్లాట్లు అమ్మబడును. మంచి వాస్తు & ప్లాట్లు సైజులు కలవు. బ్యాంకులోను కలదు. 040-24126888/9121797919

భువనగిరి డాల్ఫిన్ హోటల్ దగ్గరగా హైవే ఆనుకొని క్లియర్ టైటిల్‌తో అప్రూవ్డ్ లే అవుట్ నందు 2000 చ॥గ॥ ప్లాట్ నిర్మాణానికి రడీగా కలదు. రెండు 1000 చ॥గ॥ కూడా యివ్వబడును. ✆ 9346853399/ 9347744702

హైదరాబాద్, బోడుప్పల్, మేడిపల్లి సాయిప్రియ, చెంగిచెర్ల, నారపల్లి, అన్నోజిగూడ, పోచారం, ఘట్‌కేసర్, బీబీనగర్ ఇండ్లు, ప్లాట్లు అమ్మబడును, కొనబడును. ✆ 9391122509.

HNK, 100 Ft Road (తులసి బార్ దగ్గర) Two Sides 30 Ft Road, LRS, క్లియర్ టైటిల్ 50x45, 245 గ॥లు Square Corner ప్లాట్ అమ్మబడును. # 9700459171.

245 గజాల ప్లాట్ అమ్మకమునకు కలదు. గణేష్‌నగర్ కాలనీ, గోపాల్‌పూర్. ✆ 9949567765

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లేఅవుట్ ప్లాట్లకై 9032111600.

వరంగల్-ఖమ్మం మెయిన్ రోడ్‌కు దగ్గర 174 గజాల (28x56) S/F హరిచందన చిట్స్ వెనుక గల ప్లాట్ అమ్మకం @ 16800/- (లోన్ సౌకర్యం). సంప్ర॥ 9866017144.

నర్సంపేట్ రోడ్, జాన్‌పీరీలు పెట్రోల్ పంప్ ప్రక్కన, మేన్‌రోడ్‌కు 565 గజాల North Facing ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 8008552558.

హైద్రాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ॥కే HMDA ప్లాట్స్ కలవు 22 లక్షలకే 2BHK హౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. ✆ 9642142265

హన్మకొండ రవి బుక్‌స్టాల్ ప్రక్కన హన్మకొండ పోలీస్ స్టేషన్ ఎదురుగా 300 yrds మెన్‌రోడ్డుకు 100 mts దూరంలో W/N ఫేస్ గల ప్లాట్ అమ్మబడును. 9849077636.

అడ్వకేట్స్ కాలనీలోని SR నేషనల్ హైస్కూల్ ఎదురుగా, బాలాజి టవర్స్ నందు 303, 503, 1320 S.Ft. E/F గల with Parking for Sale/ Rent. Cont: 7674906679, 7674906607.

సమత వెంచర్స్ భీమారంలో 200 ఫీట్ల NH2 రింగ్ రోడ్‌లో 1000 గజముల ప్లాటు రోడ్ ఫేసింగ్ గలది అమ్మబడును. పక్కా రిజిస్ట్రేషన్ కలదు. సం॥ 9399913107, 8686904586.

HNK గుండ్లసింగారం, చైతన్యపురి కాలనీ W/F 300 sq.yards (45x60) గల plot అమ్మబడును. Cont: 9849460206, 8309538409.

Commercial plot for sale at Hunter Road, Near JSM School, 235 yrds. (79.5 lakhs) serious buyers only. (No brokers) # 9866885525.

WGL రంగశాయిపేట వాటర్ ట్యాంక్, తెలంగాణ కాలనీలో 280 గజాల N/F గల ప్లాట్ అమ్మబడును. Cell: 9346675764.

SHOP FOR SALE

HNK చౌరస్తా C.P రెడ్డి కాంప్లెక్స్‌లో 1st Floor కాంప్లెక్స్ మధ్యలో ఉన్న Commercial షట్టర్ అమ్మబడును. Cont: 9849429277.

LEASE / RENT

HNK కొత్తూరు జెండా - కుమార్‌పల్లి రోడ్డులో 4 అంతస్థుల New బిల్డింగ్ (ప్రతి ఫ్లోర్ 1850 Sq.Ft) గలది లాంగ్‌టర్మ్ లీజుకు/ అద్దె ప్రాతిపదికన నర్సింగ్ హోమ్‌లు/ బ్యాంక్‌లకు/ మెడికల్ షాపులకు/ స్కూల్స్/ ట్యుటోరియల్స్‌కు/ ప్రభుత్వ & ప్రైవేట్ ఆఫీసులకు లీజు/ అద్దెకివ్వబడును. సం॥ 9032473508. Email: renthnk@gmail.com

బొల్లికుంట వాగ్దేవి కాలేజ్‌కి 1 K.M దూరంలో గల Godawn 11000 Sft గల Godawn Lease కి గాని, Rentకి ఇవ్వబడును. Cont: 8978635553.

HNK REC మయూరి గార్డెన్ వెనుక 2500 Sft గల మ్యారేజ్ హాల్ & అదాలత్ సెంటర్‌లో 5 షాపులు కిరాయికి లేదా Lease కు ఇవ్వబడును. 9347368903.



జనగామ జిల్లా చౌరస్తా Hyd. రోడ్‌కు G+3 ఫ్లోర్స్ 6400 sq.fts. కొత్త షాపింగ్ మాల్స్‌కు & బంగారం షాపుల కొరకు ఇవ్వబడును. # 9866606030, 9849259942.

LEASE / SALE

సూపర్ మార్కెట్ & బిల్డింగ్ లీజు/అమ్మకం

హన్మకొండలోని గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లోని 270 ఫ్లాట్లకోసం ఇతరులకు సప్లయి చేస్తూ మంచి రన్నింగ్‌లో ఉన్న ఎయిర్ కండిషన్ గల సూపర్ మార్కెట్ మరియు బిల్డింగ్ వేరు వేరుగా గాని మొత్తం గాని లీజు లేదా అమ్మబడును.

వివరాలకు **9912151553 9849161881**

REPAIRS

జనగామ జిల్లా ట్రాక్టర్ యజమానులకు శుభవార్త. మీయొక్క మొబైల్ సర్వీస్ (ట్రాక్టర్స్) & రోటోవేటర్స్ మీ ఇంటి వద్దనే రిపేర్ చేయబడును. Cell: 9100267302.

TOLET

Excise Colony Rajiv Park Subedari Hanumakonda 2 BHK Ground Floor Portion Bore & MCH Water Contact : 9949574442

NGO's Colony, Raghavendra Nagar, # 2-8-357, 3 B/R, H, K, 24 Hrs Water with all Facilities E/F, is for rent. Cell: 9885548370.

వడ్డేపల్లి బృందావన అపార్ట్‌మెంట్ ఎదురుగా, H.NO 2-8-6, 2 బెడ్‌రూమ్స్ గల ఇల్లు అద్దెకు ఇవ్వబడును. (శాఖాహారులకు) మాత్రమే. 24 గం॥ నీటి వసతి కలదు. సెల్: 9491999981.

Lease/Rent, Commercial space 1st, 2nd Floor, diesel colony Bustop, Main Road, Kazipet, 9908614230, 9642388368.

2 BHKV with car parking Rs. 7500 Sri Sai colony, Forest office, Subedari, HNK. Cont: 9849596557.

HNK టీచర్స్ కాలనీ ఫేస్- I నందు 2 BHK ఇండిపెండెంట్ ఇల్లు ఆఫీస్ Guest House లేదా ఫ్యామిలికి కిరాయికి ఇవ్వబడును. 9704794824.

HNK, శ్రీనివాసనగర్, హనుమాన్ టెంపుల్ ఎదురుగా (లేబర్ ఆఫీస్ వెనుకాల) 2BHK 3rd ఫ్లోర్ Rs. 5500. 24Hrs నీటి వసతి. కిరాయికి ఇవ్వబడును. 9395561655, 9490157175.

COMMERCIAL

NGO'S Colony రోడ్, భవానీనగర్ చౌరస్తాలో ఒక Shop & I Floor లో 1300 S.Ft. గలది Tuition, Chitfund, Office లకు కిరాయికి గలదు. 9849501498, 9849833162.

7500 S.Ft. గల గోదాం కిరాయికి ఇవ్వబడును. సుభాష్ రోడ్, కరీమాబాద్, వరంగల్. రామ్-లక్ష్మణ్ గార్డెన్ పక్కన, Cont: No. 9849411122, 9866728280.

HNK దర్గా 100 Ft రోడ్ PF ఆఫీస్, రైల్వే ట్రాక్ దగ్గర 10,000 Sqft గల Open Plot గోదాం కోసం షెడ్ కన్‌స్ట్రక్షన్స్ చేసి ఇవ్వబడును. 9490119248.

HNK బైలర్స్ స్ట్రీట్‌లో 10' x 20' సైజు గల షట్టర్ - వ్యాపారాలకు/ఆఫీసులకు / గోడౌన్‌లకు మొ॥గు వాటికి కిరాయికివ్వబడును. అడ్వాన్స్ 50k, Rent : 10k. సం॥ 9885887773, 7396100573

School, Jr. College, Old Age Home, Dairy forms Building with & Rooms, Open Place at Prakash Reddypet, Julywada, 9985801187.

JOBS

Required Markting Executives & Computer Hardware Eng., Qual: MBA/ Degree work @ Hyd with 2 Wheeler, www.allq.in, 9494241428

Lalitha Spices Wanted Distributors & Sales Executives Experienced Candidates are Required ✆ 9030732777/ 8341443477

Wanted Marketing Manager New District wise. Contact immediately Sysford Healthcare. Kukatpally Hyd. ✆ 9704545445.

రక్షిత హోంకేర్ (హైద్రాబాద్)లో వృద్ధులకు పని చేయుటకు అటెండర్స్ నర్సులు 18-45 సం॥ స్త్రీ, పురుషులు కావలెను. జీతం+వసతి ✆ 9963376879/ 8885529299

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూపర్వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భోజనం ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్, ✆ 7330250599.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

Wgl, Hnk, Kzp లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, పెట్రోల్ పంపులో ఫిల్లర్స్, హౌస్ కీపింగ్, మార్కెటింగ్‌కు స్త్రీ, పురుషులు కావలెను. 7075082144.

రావుబ్రదర్స్ చిట్‌ఫండ్స్ ప్రై॥లి॥ హనుమకొండ బ్రాంచ్‌నందు పనిచేయుటకు Branch Managers, Asst. Business Manager, Agents(Business) కావలెను. ఆసక్తి గలవారు ఇంటర్వ్యూకు 28/8/17న హాజరు కాగలరు.✆ 9394335568/ 9394335659.

తెలంగాణ వార్తలు న్యూస్ చానల్‌లో న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ. జీ: 18,000/- ✆ 9703241280/ 9393877596.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

సిరిసాయివృద్ధుల ఆశ్రమము హైద్రాబాద్‌లో పనిచేయుటకు లేడి ఆఫీస్ అసిస్టెంట్, లేడి కేరటేకర్స్, నర్సులు, డ్రైవర్స్ ఆయాలు భార్యభర్తలు కావలెను. 9246585901/ 9391036931

ప్రముఖ TV 11 న్యూస్ చానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్లు, & ప్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్లు కావలెను. Cont: AP:8639000084/ 7993704937/ TS:8142322214/ 53.

GNM నర్సులు మరియు ఆయాలు కావలెను. Cont: గార్డియన్ హాస్పిటల్, Opp: L.B. కాలేజి, ములుగు 'X' రోడ్, వరంగల్.

Ward Boys (2 PM - 10 PM) & GNM's for Balaji Hospital, SVN Road, Opp: Ramlaxman Theatre, Wgl. Contact: 9963641616, 0870-2501919.

Wanted Business Development Managers for MNC Company to work in Wgl, Age 26 above. Qualification: Min. Degree. Salary: PA 2 Lac & Incentives. 8096147410.

కిషన్‌పుర, హన్మకొండ నందు గల Xerox Shop నందు పనిచేయుటకు అనుభవము గల అబ్బాయి కావలెను. Salary 8000 - 12000. Contact: 9848380018.

నిరుద్యోగులకు శుభవార్త స్వతహాగా మీ ప్రాంతంలో ఉద్యోగ అవకాశం టి.వి, ఫ్రిడ్జ్, ఏ.సి, డి.టి.ఎచ్ ఎలక్ట్రికల్ ఇతర డిప్లమో కోర్సులు నేర్పించి మీకు ప్లేస్‌మెంట్స్ ఇవ్వబడును. ✆ 9603327027

VLCC Company లో పనిచేయుటకు మహిళా బ్యూటీషియన్, Male బ్యూటీషియన్ మరియు Hair Dressor కావలెను. 7780545849, 9100364355.

Receptionist కావలెను. Part Time, Full Time Female కావలెను. Cont: 9949382686.

ఆయా కావలెను. USA లో ఉండటానికి 1 సం॥ పాపను చూసుకోవడానికి విజిటింగ్ వీసా కల్గిన వారికి ప్రాధాన్యం. 8639875531.

ప్రముఖ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్‌లో పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్ & ఆఫీస్ బాయ్ కావలెను. Qly: Any డిగ్రీ. సం॥ 9866974972, 9440011067.

HNK కొత్త బస్టాండ్‌లో గల స్నేహ క్యాంటీన్‌లో సర్వింగ్ చేయుటకు మహిళలు కావలెను. ఆకర్షణీయమైన జీతం + భోజనం. 7093264008, 9848436865.

To Teach upto VI E.M. Maths (EM Back Ground Must) & కంప్యూటర్, తెలుగు DTP వచ్చిన లేడి ఆపరేటర్ కావలెను. పావని స్కూల్ ఈద్గా, HNK, 8500206307.

TATA, AC మరియు Appe నడుపుటకు లైసెన్స్ అనుభవం కల్గిన వారు కావలెను. జీ॥ 7 to 8 వేలు మరియు DA శ్వేత ఎంటర్‌ప్రైజెస్, కాజీపుర, Wgl, 9347219091.

వెల్డర్స్ మరియు హెల్పర్స్ అనుభవం కల్గిన వారు కావలెను. Minnies Industries, Mulugu Road, Darga, Hnk. 7799467870.

హన్మకొండలోని లిడియా ఫ్యాషన్ బొటిక్ నందు మహిళలకు ఫ్యాషన్ డిజైనింగ్ క్లాసెస్ నిర్వహించబడుచున్నవి. కోర్సు వివరాలకు సం॥ 9390112228.

హస్టల్‌లో పనిచేయుటకు వంటమనుషులు, పనిమనుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Naimnagar, HNK, Cell: 8008251241, 9573791693.

కష్టపడే తత్వంగల లేడి వర్కర్స్ కావలెను. పని సమయం: 9 AM to 6 PM. జీతం నెలకు రూ. 5000/-. Contact: Cell: 7799278952.

Prajay Inviting Experienced Marketing Persons for Venture at Shamirpet Salary + Incentives. Contact: 9182135265.

30 సం॥ల అనుభవం గల కన్‌స్ట్రక్షన్ కంపెనీ కొరకు అనుభవం గల మార్కెటింగ్ మేనేజర్, డెవలప్‌మెంట్ మేనేజర్, జనరల్ మేనేజర్స్ కావలెను. టీమ్‌లీడర్స్ హౌస్‌వైఫ్స్ & రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి ప్రాధాన్యత. సం॥ 9885169696.

TSRTC I & II డిపోలో కాంట్రాక్ట్ పద్ధతిలో A/c రాజధాని బస్సులో TV ఆపరేట్ చేయుటకు attender కావలెను. 9705513555, 9640721125.

ANM/GNM Sisters, B.SC. Nursing Sisters కావలెను. 6 గం॥ల డ్యూటి 8-12000 Salary. శ్రీదేవి హాస్పిటల్, విజయ టాకీస్ ప్రక్కగల్లి, కాకాజీ కాలనీ, హన్మకొండ. Cell: 9550155888.

Wanted ANM/ GNM, Aayas, Security guards. Cont: 9989138500.

సాయి నిఖిల ఐరన్ & సెంట్రింగ్ షాపు నందు పనిచేయుటకు టాటా ఏసి డ్రైవర్ & వెల్డర్స్ & వర్కర్స్ కావలెను. లోకల్ వారికి అధిక ప్రాధాన్యత. పోచమ్మమైదాన్, వరంగల్. 9849791820.

ప్రైవేట్ సంస్థ యందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సెక్యూరిటీ గార్డ్స్, ఆఫీస్ స్టాఫ్ కావలెను. # 4-9-86 Taj గ్రూప్, Andal silks, HNK. 9618101019.

Wanted Senior C.T & lab Technicians Contact Personally with Biodata 8886666320.

MARKETING / SALES

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

FACULTY / TEACHERS

Teachers to teach pre-primary English, Primary Hindi, Attractive Salary, Nalanda High School, 9848609578, 9676829667.

To Teach Physics for VIII Class to X Class and Computer Instructor for III Class to VIII. English Fluency is Must. School at Rangasaipet. Cont: 9441412898.

Wanted Teachers. ★ English (High School) (VI-X) ★ Ayahs. ★ Contact Immediately 9666025025. Avanthi High School, Hunter Road, Hnk.

Wanted Teachers to Teach Hindi, Physics, Biology. Vedavyasa Vidyalayam, Keerthi nagar, Warangal. 7396620555, 9441001756.

Wanted Teacher Primary English, Maths High School. Maths Universal School, E/M. Kadipikonda. 9441680792, 9912184278.

DRIVERS

లైఫ్ స్టైయిల్ పర్నీచర్, కరీంనగర్ గాంధీ రోడ్‌లో పని చేయుటకు Tata Ace, Ashok Layland, Ape ట్రాలీ నడుపుటకు లైసెన్స్ బ్యాడ్జీ కల్గిన వర్కర్ కు డ్రైవర్ కావలెను. జీతం: 7000/-, ఉచిత వసతి. సెల్: 99498 63130.

MEDICAL

Urgently Req Bloodbank Technicians Exp/ Freshers & Marketing Exe's Sanjeevini Bloodbank. RTC 'X' Roads, Hyd. ✆ 9246508593

TOURS & TRAVELS

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 వారణాసి, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు వైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశీలో 9 ని॥ అలహాబాద్ సీతామఢి, వింధ్యాచల్, గయ, అయోధ్య, నైమిశారణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడీ ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శంకరీదేవితో @ 33,999/- కోఛిన్, ద్వారక, ఉజ్జయిని & ఓంకారేశ్వర్‌తో @ 14,999/- కాకాని హలిడేస్ ప్రై లిమిటెడ్. ✆ 91779 42424.

కావేరి పుష్కరాలు శ్రీరంగం, రామేశ్వరం, తంజావూరు, చిదంబరం, త్రివేండ్రం, కన్యాకుమారి+ 30 క్షేత్రాలు, Sep 15 న A.C. యాత్ర, దసరకి Sep 26 న పూరి 5 రో॥ యాత్ర, లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకులు అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటీ డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఇదేం క్యాంటీన్ నిర్వహణ..?

అసంతృప్తి వ్యక్తం చేసిన డిప్యూటీ సీసీఎం నర్సింగరావు

కాజీపేట రైల్వేస్టేషన్ తనిఖీ



కాజీపేట రైల్వేస్టేషన్‌లోని క్యాంటీన్‌లో తనిఖీ చేస్తున్న దృశ్యం

కాజీపేట, న్యూస్‌టుడే : కాజీపేట రైల్వేస్టేషన్‌లో క్యాంటీన్‌లో అపరిశుభ్రతపై డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్ నర్సింగరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం ఆయన స్టేషన్‌లో రైల్వే స్వచ్ఛ పక్షోత్సవాల సందర్భంగా తనిఖీ నిర్వహించారు. వంట గది ఆహారం తయారీ తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పాత గోడల మధ్య నిబంధనలు పాటించకుండా నిర్వహించడం తనకు నచ్చలేదని స్థానిక అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. క్యాంటీన్ నిర్వహిస్తున్న బృందావన్ సంస్థకు నోటీసులు ఇవ్వాలని చెప్పారు. తర్వాత ఆయన ఆహారాన్ని రుచి చూశారు. స్టాళ్లను సందర్శించి అక్కడ ఉన్న వివిధ ఆహార పదార్థాలను ప్రయాణికులకు అందించి అభిప్రాయాలు సేకరించారు. హాకర్లందరికీ తప్పనిసరిగా ఆరోగ్యకార్డులుండాలని ఈ నిబంధనను అధికారులు తప్పక పాటించాలని సూచించారు. ఏరియా అధికారి పూర్ణ చందర్‌రావు, స్టేషన్ మేనేజర్ సుధాకర్, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసు, ఆర్‌పీఎఫ్ సీఐ వీరన్న, ఎస్సై శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎంబీఏ తరగతులు ప్రారంభం

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే : కాకతీయ విశ్వవిద్యాలయం వారు అందిస్తున్న రెగ్యులర్ పీజీ, ఎంబీఏ కోర్సుల్లో ఈనెల 28వ తేదీ నుంచి తరగతులు బోధన ప్రారంభమవుతుందని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.పురుషోత్తం శనివారం ప్రకటనలో తెలిపారు. పీజీ ప్రథమ, ఎంబీఏ మూడో సెమిస్టర్ విద్యార్థులకు తరగతులు మొదలవుతాయని వివరించారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులు విధిగా తరగతులకు హాజరుకావాలని తెలిపారు. 75 శాతం హాజరులేకుంటే పరీక్షలకు అనుమతించమని ఆయన స్పష్టం చేశారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం

బచ్చన్నపేట, న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీని ఓ ద్విచక్ర వాహనం ఢీకొట్టగా ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని గుడి చెరువు సమీపంలో శనివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామానికి చెందిన దండు యాదగిరి-అంజమ్మ దంపతుల రెండో కుమారుడు మహేందర్(22) సొంత పనుల నిమిత్తం బచ్చన్నపేటకు వచ్చాడు. బచ్చన్నపేటలో వరసకు బావ అయిన నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పండుగ కనకయ్యను కలిశారు. ఇద్దరు కలిసి కనకయ్య స్వగ్రామమైన నాగిరెడ్డిపల్లికి వెళ్తున్నారు. ఈ క్రమంలో గుడి చెరువు సమీపంలో ఆగి ఉన్న లారీని వెనక నుంచి ఢీకొట్టారు. ఈ ఘటనలో మహేందర్ అక్కడికక్కడే మృతి చెందారు. కనకయ్య తలకు తీవ్ర గాయమైంది. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో కనకయ్యను ఆసుపత్రికి తరలించారు. మృతుడు మహేందర్ ఆర్ఎంపీగా పని చేస్తున్నాడు. ఘటనా స్థలానికి ఎస్సై భరత్‌కుమార్ వచ్చి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నామినేటెడ్ పదవి కోసమే ఆరాటం

తెదేపా నేత అశోక్‌కుమార్

బాలసముద్రం, న్యూస్‌టుడే : తెరాస నేత తక్కళ్లపల్లి రవీందర్‌రావు నామినేటెడ్ పదవి కోసం ఆరాటపడుతూ తప్పు చేసిన వారికి వత్తాసు పలుకుతున్నారని, ఇందులో భాగంగానే తమ నేత గండ్ర సత్యనారాయణరావుపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరు అశోక్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం బాలసముద్రంలోని తెదేపా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 21న జయశంకర్ జిల్లా గణపురం మండలం మత్స్యకార సహకార సంఘం ఎన్నికలు జరిగిన క్రమంలో తెదేపా మద్దతుదారులు 5 మంది, తెరాస మద్దతుదారులు నలుగురు గెలుపొందారన్నారు. 22న ఛైర్మన్ ఎన్నికలు జరగాల్సి ఉండగా స్థానిక ఎమ్మెల్యే, శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఫోన్ చేసి వాయిదా వేయించారన్నారు. మద్దతుదారులను భయభ్రాంతులకు గురి చేస్తూ రాజ్యాంగ హోదాలో ఉన్న మధుసూదనాచారి తన స్థాయిని దిగజార్చుకున్నారని మిర్రించారు. ఈ ఎన్నికలపై ఏమాత్రం అవగాహన లేని తక్కళ్లపల్లి రవీందర్ రావు గండ్ర సత్యనారాయణపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు చాడ రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్లుగా తెదేపా సభ్యత్వం కలిగి పార్టీ మద్దతుతో డైరెక్టర్‌గా గెలిచిన మునిగాల రమేష్ తెరాస పార్టీ వ్యక్తి, గండ్ర సత్యనారాయణ డైరెక్టర్లను కిడ్నాప్ చేశారని రవీందర్‌రావు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని చెప్పారు. సమావేశంలో హన్మకొండ సాంబయ్య, ఎండీ.రహీం, మార్గం సారంగం, ఓరం సమ్మయ్య, కుసుమ శ్యాం, రాచకొండ రాజగోపాల్, గొల్లపల్లి ఈశ్వరాచారి, అనిశెట్టి సతీష్, కాగితాల జయశంకర్, మాడగాని మనోహర్, కిన్నెర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి చికెన్ ధరలు



కిలో వెల రూపాయలలో

	వెన్‌కాబ్	సుగుణ
ఫారం	82	80
హోల్‌సేల్	...	...
లైవ్ రిటైల్	97	95
డ్రెస్ట్ స్కిన్‌తో	136	138
స్కిన్‌లెస్	160	162

సుగుణ : 93479 48884, 93464 02116
వెన్‌కాబ్ : 98492 19870 న్యూస్‌టుడే, కాజీపేట


ఆదిదేవుడు.. అరుదెంచె..!

గరిక గణపతి



పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా వరంగల్‌లోని వెండి, బంగారు వర్తక సంఘం ఆధ్వర్యంలో మట్టి గణనాథునికి పచ్చని గరికతో అలంకరణ

కాలరూపా.. కమనీయనాథా..



వరంగల్ రైల్వేగేట్ గణపతి నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆకట్టుకుంటున్న 12 అడుగుల కాలరూప గణనాథుడు

గవ్వల గణపతి



వరంగల్ జేపీఎన్‌రోడ్డులో సిద్ధివిఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 121 కిలోల గవ్వలతో పాటు మట్టితో కొలువైన గణనాథుడు

చాక్లెట్ కావాలా భక్తా..



వరంగల్ పెరకవాడలో 9 వేల చాక్లెట్లతో తయారైన మహాగణపతి

భజన చేద్దాం రండి..



మహబూబాబాద్ పట్టణంలోని మార్వాడి సత్రంలో భక్తి భజన చేస్తున్న భక్తవత్సలుడు

న్యాయ వినాయకుడు



హన్మకొండ అదాలత్ కూడలిలో జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కొలువైన దీవెనలందించే గణపతి

శంఖు, చక్ర గదాహస్తే..




వరంగల్ కరీమాబాద్‌లోని సుభాష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు శంఖం, చక్రం, గదలతో బయలుదేరిన వినాయకుడు

ప్రకృతి రూపా.. పాహిమాం..



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు బస్టాండ్ రోడ్డులో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పూజలందుకుంటున్న ప్రకృతి పరిరక్షకుడు

శయనించు.. మా గణేశా..



వరంగల్ రామలింగేశ్వరస్వామి ఆలయంలో

ఆది దేవుడు అరుదెంచాడు.. ప్రకృతి ప్రేమికుడు ప్రేమను పంచాలని కొలువుదీరాడు.. ప్రథమ పూజితుడు.. విఘ్నాధిపతి.. గణనాథుడు ఘనంగా వేదికలపై ఆశీనుడయ్యాడు. వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలతో పాటు జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ జిల్లాలలో మట్టితో పాటు వివిధ వస్తువులు, పదార్థాలతో తయారుచేసిన గణపతి ప్రతిమలు ఘనంగా అలంకృతమై పూజలందుకున్నాయి. యువజన, మహిళ, విద్యార్థి, వ్యాపార, కాలనీవాసుల ఆధ్వర్యంలో సుందరమైన లంబోదరుని భారీ విగ్రహాలను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికలపై ప్రతిష్ఠించారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఈసారి ఎక్కువ మంది మట్టి మహా గణపతులను తీర్చిదిద్దారు. పర్యావరణానికి ఏమాత్రం హాని కలిగించని సహజ సిద్ధమైన రంగులతో వేదికలనెక్కిన గణనాథులు వేనోళ్ల కీర్తనలందుకుంటున్నారు.

– ఈనాడు, న్యూస్‌టుడే బృందం

చేయెత్తి దీవిస్తా..



జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో దీవెనలందిస్తున్న లంబోదరుడు

రథసారథైన మూషికం..



హన్మకొండలోని విద్యారణ్యపురిలో...

టెంకాయ గణపతి



వరంగల్ ఎస్ఆర్ఆర్‌తోటలో...

ఫొటోఫ్రేమ్‌లో ఒదిగిన గణేశుడు



మహబూబాబాద్ నెహ్రూ పార్కు వద్ద ఫొటోఫ్రేమ్‌లో ఒదిగిన పార్వతీ నందనుడు

నెమలి వాహన సోదరా..



వరంగల్ పాతబీట్‌బజార్ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోదరుడు కుమారస్వామి వాహనమైన నెమళ్లతో కొలువైన షణ్ముఖ సోదరుడు

వెదురురూపాయ నమః




వరంగల్ రామన్నపేటలో వెదురు బుట్టలతో...

తండ్రీ.. నినుతలదాల్చితిని..



మహబూబాబాద్ పట్టణంలోని శ్రీరామసేన (లక్ష్మి ఏరియా) ఆధ్వర్యంలో పరమేశ్వరున్ని తలదాల్చిన శివపుత్రుడు

మూడో కన్నుపై ప్రత్యేక దృష్టి



సీసీ కెమెరాల మరమ్మతుకు బృందం ఏర్పాటు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం వరంగల్ నగరాన్ని స్మార్ట్‌సిటీ జాబితాలో చేర్చిన తర్వాత వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పోలీసు కమిషనరేట్ పరిధిలో మొత్తం సుమారు 17 వేల వరకు అమర్చారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు డివిజన్, పోలీసుస్టేషన్లలలోని వివిధ కాలనీలలో వీటిని ఏర్పాటు చేశారు. కానీ ఆశించిన ఫలితాలు మాత్రం రాలేదు. అవి పాడైతే మరమ్మతు చేసే వారు లేక పని చేయకుండాపోయాయి. సీసీ కెమెరాలున్నా లేన్నట్లుగా మారింది. దీనిని అధిగమించడానికి స్వయంగా పోలీసులే రంగంలోకి దిగారు. వారేం చేశారో 'న్యూస్‌టుడే' కథనం.

గత రెండేళ్లుగా వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రధాన రహదారులు పలు కాలనీలలో సీసీ కెమెరాలను అట్టహసంగా ఏర్పాటు చేశారు. కాలనీలల్లో కమెండ్ కంట్రోల్ గదులను నిర్మించారు. అంత బాగానే పని చేస్తున్నాయని పోలీసులు అనుకున్నారు. కానీ కొన్ని సంఘటనలు జరిగిన సమయంలో పోలీసులు సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించేందుకు వెళ్లగా వారికి ఆధారాలు లభించ లేదు. అవి పనిచేయకపోవడంతో వారు వివిధ కేసులలో నిందితులను గుర్తించలేక పోయారు. పోలీసులు చాలా నిరాశ చెందారు. లక్షల్లో ఖర్చు చేసి ఏర్పాటు చేస్తే అవసరం మేరకు పని చేయకపోవడంతో ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసిన సందర్భాలున్నాయి. స్వయంగా పోలీస్ శాఖ రంగంలోకి దిగి పాత కెమెరాలను మరమ్మతు చేస్తోంది. తర్వాత అవసరముంటే నూతన కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. గత కొంతకాలంగా పోలీస్‌శాఖ ప్రత్యేక విభాగం ఇదే పనిపై ఉంది. వరంగల్ రైల్వేస్టేషన్ నుంచి కాజీపేట వరకు ప్రధాన రహదారిలో ఉన్న శక్తిమంతమైన సీసీ కెమెరాలను పూర్తిగా ఆధునికీకరించి ఆయా పోలీస్టేషన్లలో అమర్చిన కమెండ్ కంట్రోల్ గదికి అనుసంధానం చేస్తున్నారు. ప్రస్తుతం సుబేదారి పోలీసుస్టేషన్ పరిధిలో పనులు నడుస్తున్నాయి. గతంలో అమర్చిన సీసీ కెమెరాలలో పలు రకాల నాణ్యత లోపాలున్నట్లు గుర్తించారు. వీటిని మార్చేందుకు అవసరమైన చర్యలను పోలీసుశాఖ తీసుకుంటుంది.

సిబ్బంది కేటాయింపు..

కొన్ని రోజులుగా సీసీ కెమెరాల నిర్వహణకు సీఐ, ఎస్సైతోపాటు సిబ్బందిని కేటాయించారు. వీరు కేవలం కమిషనరేట్ పరిధిలోని కెమెరాల పని తీరు, మరమ్మతులాంటి కార్యక్రమాలను మాత్రమే చేస్తున్నారు. వీరికి ప్రత్యేకంగా కమిషనరేట్ నుంచి వాహనాన్ని కేటాయించారు. నగరంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న సీసీ కెమెరాలను వీరు పరిశీలిస్తున్నారు. అవసరం మేరకు మరమ్మతు చేస్తున్నారు. 24 గంటలు అందుబాటులో ఉంటారు. ప్రత్యేక విభాగాన్ని నిరంతరం కొనసాగించే అవకాశాలున్నాయి. పోలీసు శాఖలో పని చేస్తున్న సిబ్బందిని గుర్తించి అనుభవమున్న వారిని తీసుకొని కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. సీసీ కెమెరాల నిర్వహణకు ఎంపిక చేసిన సిబ్బందికి హైదరాబాద్‌లో 15 రోజులపాటు కెమెరాల నిర్వహణ వాటిని ఏర్పాటు చేయడం ఇతర సాంకేతికపరమైన అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం ఇన్‌స్పెక్టర్, సబ్ఇన్‌స్పెక్టర్‌తోపాటు 8 మంది కానిస్టేబుళ్లు సీసీ కెమెరాలపై విధులు నిర్వహిస్తున్నారు. అవసరాన్నిబట్టి రానున్న రోజులలో వీరి సంఖ్యను పెంచే అవకాశముంది.

సమీప పోలీసుస్టేషన్లతో అనుసంధానం..

ప్రస్తుతం ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలను వారి వారి పోలీసుస్టేషన్ పరిధిలో అనుసంధానం చేస్తున్నారు. అధికారులు వారు పోలీసుస్టేషన్ నుంచి చుట్టుపక్కల వారి పరిధిలో ఏం జరుగుతుందో తెలుసుకునే అవకాశం ఉంటుంది. ముందుగా ప్రధాన రహదారులను అనుసంధానం చేశాక వివిధ కాలనీలలో అమర్చిన సీసీ కెమెరాలను పోలీసుస్టేషన్‌కు అనుసంధానం చేస్తారు. ఇవి నిరంతరం పనిచేసే విధంగా పోలీసు శాఖ చర్యలు తీసుకుంటుంది. ఏవైన సాంకేతిక సమస్యలు వస్తే వెంటనే వారి వద్ద ఉన్న సిబ్బంది మరమ్మతు చేస్తారు.

బావిలో పడి మహిళ దుర్మరణం



పద్మ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

మదనతుర్తి(నెల్లికుదురు), న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా మానసిక స్థితి సరిగ్గాలేని మహిళ గ్రామానికి సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో పడి మృతిచెందిన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. మదనతుర్తికి చెందిన తుప్పతూరి పద్మ(48) అనే మహిళ కొద్ది రోజులుగా మతిస్థిమితం లేకుండా కుటుంబ సభ్యులతో అనాలోచితంగా మాట్లాడుతోంది. గురువారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి సాయంత్రం దాకా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలోని పలు వీధుల్లోకి గాలించినా ఆచూకీ దొరకలేదు. గ్రామానికి సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో మృతదేహం పైకి తేలి ఉండగా స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహానికి పంచనామా నిర్వహించినట్లు తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి నివాసంలో గ్యాస్ లీకేజీ

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి నివాసంలో శనివారం మధ్యాహ్నం గ్యాస్ లీకైంది. ప్రత్యక్షసాక్షులు తెలిపిన ప్రకారం... సుబేదారి పోలీసుస్టేషన్ పరిధిలో టీచర్స్ కాలనీలో నివాసముంటున్న కడియం శ్రీహరి కుటుంబ సభ్యులు ఇంట్లో ఉన్నారు. వంట గది నుంచి గ్యాస్ లీకైనట్లు వాసన రావడంతో అక్కడికి వెళ్లి చూశారు. గ్యాస్ లీకేజీని గమనించిన కుటుంబ సభ్యులందరూ బయటకొచ్చి పోలీసులకు సమాచారమిచ్చారు. సుబేదారి పోలీసులు వెళ్లి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం తెలియజేడంతో వారు అగ్నిమాపక వాహనంతో వచ్చి లీకవుతున్న గ్యాస్‌ను అడ్డుకున్నారు. సిలిండర్‌ను మార్చి మరో సిలిండర్‌ను తీసుకున్నారు. సిలిండర్ చిన్నపాటి లోపంతో గ్యాస్ లీకై ఉంటుందని నిపుణులు అనుమానం వ్యక్తం చేశారు.

మున్నేరు వాగులో కుళ్లిన మృతదేహం

గొల్లచర్ల(డోర్నకల్), న్యూస్‌టుడే: డోర్నకల్ మీదుగా ప్రవహించే మున్నేరు వాగులో శనివారం ఒక కుళ్లిన మృతదేహం కొట్టుకొచ్చింది. గొల్లచర్ల శివారు కంసలితండా సమీపంలో దీనిని కనుగొన్నారు. మృతుని వయసు 40-50 ఏళ్ల మధ్య ఉంటుంది. కుడి కాలు తొడ వరకు లేదు. ఇతను అంగ వికలాంగుడై ఉంటాడని అనుమానిస్తున్నారు. ముఖం గుర్తు పట్టలేనంతగా కుళ్లిపోయింది. ఇతను ఎవరైంది తెలియరావడం లేదు. రక్షక భటులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని బయటకు వెలికితీశారు. మహబూబాబాద్ రూరల్ రక్షణ వలయాధికారి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

శాయంపేట(ఆత్మకూరు), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన గోవిందాపూర్ క్రాస్ రోడ్డులో శుక్రవారం చోటు చేసుకుంది. శాయంపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పరకాల మండలం అలియాబాద్‌కు చెందిన కటకం సాంబయ్య(65) మందారిపేట సమీపంలో ఉన్న ఓ స్టోన్‌క్రషర్‌లో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజు ఇంటి వద్ద నుంచి సైకిల్‌పై వస్తూ పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే శుక్రవారం మధ్యాహ్నం సైకిల్‌పై పనికి వెళుతుండగా.. గోవిందాపూర్ క్రాస్ రోడ్డుకు వద్దకు రాగానే వెనుకవైపు నుంచి అతివేగంగా వచ్చిన టాటాఏస్ వాహనం సైకిల్‌ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతునికి బంధువు మధుసూదన్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల అదుపులో ముగ్గురు..!

మోద్దులగూడెం(కురవి), న్యూస్‌టుడే: గంజాయి తరలింపు కేసులో అనుమానితులుగా ఉన్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన వీరు ముఠాగా ఏర్పడి ఎండు గంజాయి తరలిస్తుండగా మహబూబాబాద్‌లో పోలీసులకు దొరికారు. వారిచ్చిన సమాచారంతో మహబూబాబాద్ రూరల్ సీఐ ముత్తిలింగయ్య, కురవి ఎస్సై అశోక్ సిబ్బందితో మోద్దులగూడెం శివారు జుజ్జూరి తండాకు ధారావత్ వీరన్న, ధారావత్ పూల్ సింగ్, కొత్తూరు(సి) శివారు గుజిలీతండాకు చెందిన జాటోతు రాందాస్‌ల ఇళ్లలో తనిఖీలు చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. దీనిపై సీఐ ముత్తిలింగయ్యను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా డీఎస్పీ ఆదేశాల మేరకు ముగ్గురిని తీసుకెళ్లామన్నారు.

పోలీసుల అదుపులో తుపాకీ ముఠా ప్రధాన నిందితుడు....?

దంతాలపల్లి, న్యూస్‌టుడే: మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్లలో జరిగిన హత్య కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాన్ని రేకెత్తించింది. రేపోణికి చెందిన తెరాస ఉపాధ్యక్షుడు కొంపెల్లి యాకయ్యను జూన్ 28న రాత్రి పాతకక్షల నెపంతో తుపాకీతో కాల్చి చంపారు. ఈ కేసులో 11 మందిని గుర్తించారు. వారిలో ఆరుగురిని ఈ నెల 4న అరెస్టు చేశారు. మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు గతంలోనే ప్రకటించారు. ప్రధాన నిందితుడు శనివారం తొర్రూరు పోలీసులకు లొంగిపోయినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయాన్ని ఎస్సై వెంకటేశ్వర్లు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా హత్య కేసు దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

క్రైం కార్నర్

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

పాపయ్యపేట(చెన్నారావుపేట), న్యూస్‌టుడే: ఓ వ్యక్తి మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం చెన్నారావుపేట మండల పరిధిలోని పాపయ్యపేట శివారు నడిమిగడ్డతండాలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం భూక్య అమ్రుకు ఇద్దరు కుమారులున్నారు. వారిలో పెద్ద కుమారుడు ఏ పని చేయకుండా ఇంట్లో ఉంటుండంతో తల్లిదండ్రులు శుక్రవారం మందలించారు. దీంతో మనస్తాపం చెందిన భూక్య బాలు శనివారం ఉదయం ఇంట్లో ఉన్న పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తండ్రి అమ్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పంచనామా నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

ఏటూరు గ్రామంలో..

ఏటూరునాగారం, న్యూస్‌టుడే: కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామానికి చెందిన చిట్యాల ఆనందం(28) అనే యువకుడు శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కన్నాయిగూడెం ఎస్సై వెంకటేశ్వర్‌రావు కథనం ప్రకారం ఆనందం కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. అతనికి వివాహం కూడా కాలేదు. ఇటీవల ఆరోగ్యం క్షీణించింది. మనస్తాపానికి గురై శనివారం ఉదయం 11.30 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఏటూరునాగారంలోని సామాజిక వైద్యశాలకు తరలించారు. చికిత్స చేస్తున్న క్రమంలో మధ్యాహ్నం 2 గంటలకు మృతి చెందాడు. మృతుడి తల్లి లాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో రైతు మృతి



ఇజ్జయ్య

పర్వతగిరి, న్యూస్‌టుడే: వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పోకల ఇజ్జయ్య అనే రైతు శుక్రవారం మృతి చెందారు. బంధువుల, స్థానికుల కథనం ప్రకారం.. ఇజ్జయ్య తనకున్న వ్యవసాయ భూమిలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో గురువారం రాత్రి గుండెపోటుకు గురయ్యారు. కుటుంబసభ్యులు వెంటనే 108 వాహనంలో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మృతుడికి భార్య సుశీల, నలుగురు కుమార్తెలు ఉన్నారు.

విద్యుదాఘాతంతో యువరైతు మృతి



వీరేందర్

రామాంజాపూర్(వెంకటాపూర్),న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో గాదె వీరేందర్(35) అనే యువరైతు మృతి చెందిన సంఘటన మండలంలోని రామాంజాపూర్‌లో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..మృతుడు వీరేందర్ రామాంజాపూర్ శివారు చెంచుకాలనీకి చెందిన రైతు. అదే గ్రామానికి చెందిన రోజాతో 17 ఏళ్ల క్రితం వివాహమైంది. పసుపు కుంకుమ కింద ఎకరం భూమి ఇచ్చారు. ఆ ఎకరం భూమిలో బోరుబావిని తవ్వించుకుని ఏటా రెండు పంటల వరి సాగు చేస్తున్నారు. ప్రవృత్తిగా విద్యుత్ మెకానిక్. రామాంజాపూర్, శివారు గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తూ.. మోటార్లు చెడిపోతే బాగు చేస్తూ జీవనం సాగించేవారు. వ్యవసాయ బోర్ల వద్ద ప్లాస్టిక్ స్టార్టర్ డబ్బాలు అమర్చేవారు. శనివారం మధ్యాహ్నం వరి పొలానికి యూరియా చల్లారు. పని పూర్తయిన వెంటనే కాళ్లు చేతులు శుభ్రం చేసుకోవడం కోసం మోటారు ఆన్‌చేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురయ్యారు. అందరికీ ప్లాస్టిక్ స్టార్టర్ డబ్బాలను అమర్చిన వీరేందర్ తాను మాత్రం ఇనుప స్టార్టర్ డబ్బా వద్దే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. మృతుడికి భార్య రోజా, పిల్లలు వైష్ణవి, వికాస్ ఉన్నారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురు ఆత్మహత్యాయత్నం

గూడూరు, న్యూస్‌టుడే: మండలంలో శుక్రవారం వివిధ కారణాలతో మగ్గురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. బొల్లేపల్లికి చెందిన కందికట్ల జంపయ్య కుటుంబ కలహాలతో శుక్రవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి గ్రామ సమీపంలోని అడవిలోకి వెళ్లి పొదల మధ్య దాక్కున్నాడు. జంపయ్య కోసం బంధువులు, గ్రామస్థులు రెండు గంటల పాటు గాలించారు. స్థానికుల సమాచారంతో పొదల మధ్య పరిశీలించగా అపస్మారక స్థితిలో పడిఉన్నాడు. వెంటనే గూడూరులోని సీహెచ్‌సీకి తరలించి చికిత్స చేయించారు. గూడూరులోని గొల్లగూడానికి చెందిన మండల కుమార్ కుటుంబ కలహాలతో శుక్రవారం పురుగుల మందు తాగాడు. వెంటనే గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే అసుపత్రికి తరలించారు. కొల్లాపురం శివారు గండితండాకు చెందిన బానోత్ కల్యాణి విషగుళికలు మింగి పడిపోవడంతో వెంటనే గూడూరు ఆసుపత్రికి తరలించారు. గండితండాలో గణపతి మండపం కోసం అదే తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులు కల్యాణి ఇంటికొచ్చి కర్రను తీసుకెళ్లిన క్రమంలో ఘర్షణ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన కల్యాణి విషగుళికలు మింగింది. వెంటనే ఆసుపత్రికి తరలించారు. కల్యాణి తల్లి ఫిర్యాదు చేయగా ఇద్దరు వ్యక్తులపై కేసునమోదు చేసినట్లు ఎస్సై రామారావు తెలిపారు.

నాణ్యమైన విద్య.. మెరుగైన వైద్యం

ఇదీ గురుకుల విద్యాలయాల్లో అమలవుతున్న విధానం..



స్టేషన్‌ఘన్‌పూర్, న్యూస్‌టుడే

ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లోని విద్యార్థులకు కార్పొరేట్ విద్య సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యనందిస్తున్నారు. ఆరోగ్యంపైనా శ్రద్ధ తీసుకుంటున్నారు. హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో నలుగురు వైద్యుల బృందంతో ప్రత్యేక ఆరోగ్య సలహాల కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. దీర్ఘకాలిక వ్యాధులకు గురైన విద్యార్థులకు ఉచిత చికిత్స అందిస్తున్నారు.

విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా

గత విద్యా సంవత్సరంలో.. గురుకుల విద్యా సంస్థల్లోని విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి ఆదేశానుసారం హైదరాబాద్ మసాబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేకంగా 'పెనేషియా హెల్త్ కమాండ్స్ కేంద్రం' పేరుతో ఉచిత వైద్య, ఆరోగ్య సలహాల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో నలుగురు వైద్యుల బృందం నిరంతరం విధులు నిర్వహిస్తుంటారు. వారికి ఏ సమయంలో ఫోన్ చేసినా.. వైద్య, ఆరోగ్య సలహాలు, సూచనలు, మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తారు. విద్యార్థులకు వైద్యచికిత్సలు అందేలా కృషి చేస్తారు.

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు ఇలా..

రాష్ట్రంలో..

గురుకుల డిగ్రీ కళాశాలలు	30
పాఠశాలలు	103
జూనియర్ కళాశాలలు	134

ఉమ్మడి జిల్లాలో..

డిగ్రీ	4
జూనియర్ కళాశాలలు	16
పాఠశాలలు	12
మొత్తం విద్యార్థుల సంఖ్య	1,00,000

కేంద్రం పని తీరిలా..

పెనేషియా హెల్త్ కమాండ్స్ కేంద్రం వైద్యుల సూచనల ప్రకారం రాష్ట్రంలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పనిచేసే హెల్త్ అసిస్టెంట్లు (బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేసిన వారు) వైద్య శిబిరాలు నిర్వహించారు. వాటిలో చదివే విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ప్రతి విద్యార్థి బరువు, ఎత్తు, ఊపిరి పీల్చక ముందు, పీల్చిన తర్వాత ఛాతీ విస్తీర్ణం, అవయవాల పనితీరు తదితర అంశాలతో పూర్తిస్థాయి ఆరోగ్య నివేదికలను సిద్ధం చేశారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా గుర్తింపు సంఖ్య కేటాయించారు. పెనేషియా హెల్త్ కమాండ్స్ (పీహెచ్‌సీ) కేంద్రం వైద్యులు అందజేసిన ట్యాబ్‌లలో విద్యార్థులకు కేటాయించిన గుర్తింపు సంఖ్యలతో పాటు ఆరోగ్య నివేదికలను నిక్షిప్తం చేశారు. విద్యార్థులకు ఆరోగ్యానికి సంబంధించిన సమగ్ర వివరాలను పీహెచ్‌సీ హెల్త్ కమాండ్స్ కేంద్రానికి 'మెడ్‌నోట్' అనే యాప్ ద్వారా పంపించారు. ప్రస్తుతం ఈ కేంద్రంలో రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంది.

వైద్యుల సూచనలు అమలు

రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాలయాల్లో హెల్త్ అసిస్టెంట్లు 24 గంటలు అందుబాటులో ఉంటూ విద్యార్థులకు ప్రాథమిక వైద్య చికిత్స అందిస్తారు. ప్రతి రోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 6 నుంచి 7.30 గంటల వరకు వైద్య చికిత్స అందజేస్తున్నారు. సాధారణంగా తలనొప్పి, జలుబు, దగ్గు, జ్వరం, విరేచనాలతో బాధ పడుతున్న విద్యార్థులకు పాఠశాలల్లోనే మందులను అందజేస్తున్నారు. తీవ్రమైన జ్వరం, వాంతులు, విరేచనాలు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థుల వివరాలను వారికి కేటాయించిన గుర్తింపు సంఖ్యలతో ట్యాబ్‌లలో నిక్షిప్తం చేస్తున్నారు. ఆ వివరాలను 'మెడ్‌నోట్' అనే యాప్ ద్వారా పీహెచ్‌సీ కేంద్రానికి పంపిస్తున్నారు. అక్కడున్న వైద్య బృందం వివరాలను పరిశీలించి వైద్య చికిత్సలకు సంబంధించిన సలహాలు అందజేస్తారు. మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి, లేదా జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులకు, అక్కడా నయం కాకపోతే హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రులకు సిఫారసు చేస్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వ్యాధి నయం కాకపోతే ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ చికిత్స అందేలా ఏర్పాట్లు చేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి 104, 108 సంస్థలతో ఒప్పందం చేసుకోవడంతో రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాలయాలకు 104, 108 సేవలు అందుతున్నాయి. ప్రతి రెండు నెలలకోసారి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి తగిన సూచనలందిస్తారు.

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి చికిత్స

దీర్ఘకాలిక వ్యాధులకు గురైన విద్యార్థులకు పీహెచ్‌సీ కేంద్రం వైద్యులు మెరుగైన చికిత్స అందజేస్తున్నారు. సదరు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. దసరా, సంక్రాంతి, వేసవి సెలవుల్లో ఆ విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లినప్పుడు వారి తల్లిదండ్రులకు తరచూ ఫోన్‌ద్వారా సలహాలు అందజేస్తున్నారు.

ఈ ఏడాది మరిన్ని సేవలు

ప్రస్తుత విద్యా సంవత్సరంలో గురుకుల విద్యాలయాల్లో చదివే విద్యార్థులకు మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి. దంత సమస్యలు, పోషకాహార లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు.

గాంధీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స

ప్రకాశ్, ఏడో తరగతి, స్టేషన్‌ఘన్‌పూర్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రామచంద్రాపురం మా స్వగ్రామం. నాన్న లేడు. తల్లి రేణుక కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నా. గతేడాది ఆరో తరగతి చదువుతుండగా మూత్రం పోస్తుంటే నొప్పి వచ్చేది. పాఠశాలలో వైద్య పరీక్షలు చేశారు. నా అనారోగ్య సమస్యపై హైదరాబాద్‌లోని వైద్యులకు సమాచారమందించారు. వారు వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి సిఫారసు చేశారు. అక్కడి వైద్యులు పరీక్షించి మూత్రనాళం మెలికపడిందని, శస్త్ర చికిత్స చేసేందుకు అవసరమైన ఆధునాతన పరికరాలు లేవన్నారు. వారి సిఫారసు మేరకు హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేశారు. ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నా.

విద్యార్థుల పాలిట వరం

–చందు, పదో తరగతి, స్టేషన్‌ఘన్‌పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల



చిన్న తలనొప్పి వచ్చినా వైద్య చికిత్స అందుబాటులో ఉంది. ఏడాది క్రితం వైద్య పరీక్షలు నిర్వహించారు. పోషకాహార లోపం ఉందా అని పరీక్షించారు. నాకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించారు. జ్వరం వచ్చినా హైదరాబాద్‌లోని వైద్యుల బృందానికి సమాచారమందిస్తున్నారు. వారి సూచనల మేరకు మందులు అందజేయడం బాగుంది. ఈ కార్యక్రమం విద్యార్థుల పాలిట వరం.



స్టేషన్‌ఘన్‌పూర్‌లోని గురుకుల కళాశాలలో విద్యార్థులకు చికిత్స చేస్తున్న హెల్త్ అసిస్టెంట్

చదువే అన్నిటికీ మూలం..

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



ప్రదర్శనలో పాల్గొన్న ఎస్పీ కోటిరెడ్డి తదితరులు

మరిపెడ, న్యూస్‌టుడే: చదువే అన్నిటికీ మూలమని, విద్యను నమ్ముకొని ఎంతో మంది మహనీయులయ్యారని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి అన్నారు. శనివారం మరిపెడ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు చట్టాలు, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, పాఠ్య పుస్తకాలు కొనుగోలు చేయలేని పరిస్థితిలో తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యసించి పట్టుదలతో ఐపీఎస్ అయ్యానన్నారు. లక్ష్య సాధనకు నిరంతరం కృషిచేశానని అన్నారు. మహనీయుల మాటలను ఆదర్శంగా తీసుకొని పట్టువీడకుండా పోలీసు అధికారిని అయ్యానని చెప్పారు. ఓ స్థాయిలో ఉన్నవారు చెబితే మార్పువస్తుందనే నమ్మకంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాద నివారణకు అవసరమైన ముందుజాగ్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా మరిపెడ లాంటి ప్రాంతంలో గతంలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల ఉత్పత్తి, నిరక్షరాస్యత, బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు అవగాహన పెంచుకొని తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. విద్యార్థి దశలో సెల్‌ఫోన్ వినియోగం వల్ల యువత పెడదోవ పడుతోందని అన్నారు. భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని , అబ్దుల్‌కలాం, భగత్‌సింగ్, రాయప్రోలు సుబ్బారావు వంటి మహనీయుల జీవిత గ్రంథాలను చదవాలని సూచించారు. సమావేశంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి వెంకటేశ్వర్లు, తొర్రూరు డీఎస్పీ రాజారత్నం, విశ్రాంత ఉపాధ్యాయుడు గాదె అశోక్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ మల్లు ఉపేందర్‌రెడ్డి, ట్రస్మా నాయకుడు శ్రీపాల్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్ ప్రసంగించారు. మరిపెడకు చేరకున్న జిల్లా ఎస్పీకి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బ్యాండ్‌ట్రూప్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. కళాకారులు విద్యార్థులను చైతన్య పరిచేందుకు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి.



సదస్సుకు హాజరయిన విద్యార్థులు

10/10 జీపీయే సాధనే లక్ష్యం కావాలి

పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సరోత్తమరెడ్డి

డోర్నకల్, న్యూస్‌టుడే: పది పరీక్షల్లో 10/10 జీపీయే సాధనే ప్రభుత్వ ఉపాధ్యాయుల లక్ష్యం కావాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తమరెడ్డి పేర్కొన్నారు. డోర్నకల్‌లో 2016-17 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలు రాసి మెరుగైన జీపీయే సాధించిన ఆరుగురు విద్యార్థులకు శనివారం ఆయన ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. స్థానిక జైన్ భవనంలో ఈ కార్యక్రమం ఏర్పాటైంది. సరోత్తమరెడ్డి మాట్లాడుతూ సర్కారు బడుల్లో చేరే పిల్లలకు ప్రభుత్వం నాణ్యమైన విద్య, ఉచిత వసతులు అందిస్తోందని చెప్పారు. ఇష్టపడి విద్యనభ్యసించడం ద్వారా మంచి జీపీయే సాధించాలని ఆకాంక్షించారు. సర్కారు బడుల్లో మంచి ఉత్తీర్ణత వస్తే ఆ ఘనత అందరి సొంతమవుతుందని తెలిపారు. ఇప్పటి నుంచే ఈ ప్రయత్నం మొదలు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా 398 ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇప్పిస్తామన్నారు. అనంతరం సరోత్తమరెడ్డిని సంఘం బాధ్యులు సత్కరించారు. సమావేశంలో సంఘం నేతలు సతీశ్‌రెడ్డి, బద్రినారాయణ, వినోద్‌కుమార్, బి.శ్రీనివాస్, సీతారాములు, .ప్రభుదాస్, మండల పరిషత్తు అధ్యక్షురాలు రమ్య, సర్పంచి లావణ్య, మండల విద్యాధికారి మధులత పాల్గొన్నారు.

చిత్తడిగా మారిన ట్యాంక్ బండ్ రోడ్డు

ములుగు, న్యూస్‌టుడే: ములుగు సమీంలోని తోపు కుంట కట్ట వాహనదారులకు సమస్యగా మారింది. చిన్న వర్షానికే చిత్తడిగా మారుతోంది. సుమారు రూ. కోటి వ్యయంతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంలో భాగంగా కట్ట ఎత్తు పెంచడం, విస్తరణలో భాగంగా ఉన్న తారు రోడ్డును తొలగించి వేసవిలో అభివృద్ధి పనులు ప్రారంచారు. తారు రోడ్డుతో ఉన్న తోపుకుంట కట్టను మట్టి రోడ్డుగా మార్చారు. గుత్తేదారు చేసిన జాప్యం కారణంగా ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షం కారణంగా రోడ్డు పూర్తిగా బురదగా మారి వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. చెరువు కట్ట మొత్తం బురదతో నిండి ఉండంగా ఈసారి మహిళలు బతుకమ్మలు ఎక్కడ, ఎలా ఆడుకుంటారనేది సందేహంగానే మారింది. శనివారం జగ్గన్నపేట, మదనపల్లి, చిన్న గుంటూరుపల్లి, సారంగపల్లి, పులిగుండం, మాధవరావుపల్లి గ్రామాల ప్రజలు ములుగు తహసీల్దారు శ్రీనివాస్‌కు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. రోడ్డు బురదగా మారి వాహనాలు అదుపు తప్పి జారి పడిపోతున్నాయని పేర్కొన్నారు. స్పందించిన తహసీల్దారు ఇంజినీరింగ్ శాఖ ఈఈ కి ఫోన్ చేసి చెరువు కట్టపై మొరం పోయించాలని సూచించారు.



బురదమయంగా మారి వాహనాలు వెళ్లలేని విధంగా మారిన తోపుకుంట కట్ట

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం

ప్రతిభ

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజీ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజెల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంద్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధబీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్క స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ-I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా 2వ సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాలి. ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత

డాక్టర్ పి. ఉమామహేశ్వరి

సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు | మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.

★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మెటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంద్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్షశాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to: pratibhadesk@eenadu.net

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja <u>staked</u> Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was <u>to be</u> punished.
3) He is liable <u>to be</u> punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted <u>to be</u> a patriot.
2) You have to develop proper instructions <u>to be</u> given to it.
3) They are <u>to be</u> get the same place.
4) Two chlorine atoms has <u>to be</u> an s-p bond.
5) To be or not <u>to be</u> is the problem.
6) Do you like <u>to be</u> let alone?



7) Cause <u>to be</u> done.
8) Right <u>to be</u> elected and hold office.
9) If the United Nations is <u>to be</u> a universal organisation in the true sense.
10) Who are accepted <u>to be</u> a legal personality.
11) The proposition seems <u>to be</u> unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are <u>awards</u>. Rewards are things given to people for their <u>particular achievements</u>.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.


2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) <u>While</u> her sister <u>was singing</u>, she <u>was dancing</u>.


Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని
ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!









దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహాసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్
జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.

✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలా లంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

> మన శక్తి కన్నా
> చాలా సార్లు సహనం
> మంచి ఫలితాల్ని ఇస్తుంది
> – ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Qualification = యోగ్యత
- నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!

టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!
- పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట

అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH			
2. FOREHEAD			
3. WORM			

- ఎం.వి.కృష్ణసమీరా, బెంగళూరు

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?
- జి.డి.ఆర్. పట్నాయక్, ఖమ్మం

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?
- బి. రాజేశ్వర్, పొన్కల్


ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారిపోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.



- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)



జవాబులు: **చిలిపి ప్రశ్న:** మొదటి అక్షరం! **అవే పదాలు :** 1. నునుపు 2. నుదురు 3. పురుగు

ఎంప్లాయిమెంట్ కార్డులను రెన్యువల్ చేసుకోవాలి

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: గడువు ముగిసిన ఎంప్లాయిమెంట్ కార్డులను రెన్యువల్ చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి నూనె త్రినాథ్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1, 2000 నుంచి 2017 జులై 31లోగా తీసుకున్న ఎంప్లాయిమెంట్ కార్డుల రెన్యువల్‌కు ప్రభుత్వం మరోసారి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఎంప్లాయిమెంట్ కార్డు ఒరిజినల్, రెండు జిరాక్స్ ప్రతులు, రూ. 5 స్టాంపు అంటించిన కవరుపై సొంత చిరునామా రాసి వడ్లకొండ సమీప నీటి పారుదల శాఖ క్వార్టర్స్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

పేర్లు నమోదు చేసుకోవాలి

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 29న పట్టణంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించే వాలీబాల్ పోటీలకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ అధికారి జీవీ గోపాల్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే జట్లు ఈనెల 28లోగా 96521 97323 నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పోటీల్లో ప్రతిభచూపిన జట్టుకు బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు.

సెప్టెంబర్ 2న 'కవితాంజలి'

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: కాళోజీ నారాయణ రావు, ఆచార్య జయశంకర్ యాదిలో భాగంగా సెప్టెంబర్ 2న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పట్టణంలో 'కవితాంజలి' పేరిట కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జాగృతి జిల్లా అధ్యక్షుడు కొత్తకొండ గంగాధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని కవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

భవన నిర్మాణ కార్మికులకు ఉచిత నైపుణ్య శిక్షణ

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: కార్మిక శాఖ, జాతీయ నిర్మాణ సంస్థ(న్యాక్) ఆధ్వర్యంలో జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులకు తాపీ మేస్త్రీ, ఎలక్ట్రీషియన్ విభాగాలలో 15 రోజుల పాటు ఉచిత నైపుణ్య శిక్షణను అందజేస్తున్నట్లు జనగామ న్యాక్ కేంద్రం ఇన్‌ఛార్జి వి.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలంలో రోజుకు రూ.300 చొప్పున ప్రోత్సాహకంతో పాటు ఉచిత భోజన వసతి కల్పిస్తారని పేర్కొన్నారు. శిక్షణకు హాజరు కావాలనుకునే 18 నుంచి 45 ఏళ్ల లోపు కార్మికులు కార్మిక శాఖ నుంచి మంజూరైన గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులు, నాలుగు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో 28వ తేదీలోపు జనగామలోని కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 83745 24867, 99083 15314 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేష, ఈష).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ యోగమంత్ర (ఉ.6:00)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
★ డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
★ హోమియో (మ.2:00)
★ ఆయుష్ (మ.2:30)
★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) – ప్రాన్స్ తెంపుర & యెకిసొబ్స్ చికెన్ నూడుల్స్, ఉ.9.30: గోరుముద్దలు – టమాటో కోకోనట్ సూప్, ఉ.11.00: బాబాయ్ హోటల్ – వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, ఉ.11.30: సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, మ.12.00, రా.8:30: సూపర్ థీమ్ - గేమ్‌షో, మ.1.00: అతిథి - ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా చెఫ్ - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – సఫేద్ చికెన్, మ.3.30: మా ఊరి రుచులు – బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, సా.5.00: స్నాక్స్ – బ్రెడ్ దహీ వడ, రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – అవకాడొ క్రేప్స్ & తెలగపిండి మిక్డ్స్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: ప్రసన్న గణపతి సిదూ దేవాలయం, ఓమాహ, అమెరికా, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: విరాట్ కోహ్లి, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: విరాట్ కోహ్లి, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: అఆ, మధ్యాహ్నం: 12-00 ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్- 2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/ం సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

ఉదయం: 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, మధ్యాహ్నం:01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, **సాయంత్రం:** 05-08 సూసైడ్ స్క్వాడ్, **రాత్రి:** 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్, **మధ్యాహ్నం:** 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, **రాత్రి:**07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, **మధ్యాహ్నం:** 02-31 వివాహ్, **సాయంత్రం:** 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. సమగ్ర సస్యరక్షణలో ఎరల ప్రాధాన్యం
2. డ్రమ్‌సీడర్‌తో వరి సాగు - ప్రయోజనాలు
3. పాడిపశువుల పోషణలో జాగ్రత్తలు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

రైతేరాజు

పచ్చిరొట్ట పైర్లకు ఉండాల్సిన లక్షణాలు: తక్కువ రోజుల్లో పెరిగి ఎక్కువ పచ్చిరొట్టను ఇచ్చేలా ఉండాలి. అన్ని రకాల నేలల్లో త్వరగా పెరిగి, కలుపు పెరుగుదలను అరికట్టేదిగా ఉండాలి. నేలలో కలియదున్నినప్పుడు త్వరగా కుళ్ళి భూమిలో కలిసేలా ఉండాలి. పప్పుజాతికి చెందిన పచ్చిరొట్టయితే గాలి లోని నత్రజనిని స్థిరీకరించి నేల సారాన్ని పెంచుతుంది.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

ఆరుతడి వరి సాగులో మెలకువలు

ఈ సేద్య విధానంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలు, పరిశీలించుకొని లాభనష్టాలు బేరీజు వేసుకొని రైతులు అవలంబించాల్సి ఉంటుందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పద్ధతి నాటు వేసే పద్ధతి కన్నా ముందు రైతులందరూ ఆచరించిన పాత విధానమే. ప్రస్తుతం సాధారణ పద్ధతిలో వరి సాగు చేయాలంటే నీటి వనరులైన చెరువులు, కాలువల నుండి నీటి కోసం ఎదురు చూడటం, కూలీల డిమాండ్ ఎక్కువగా ఉండటం, నారు ముదిరిపోవటం వంటి సమస్యలు తీవ్రమవుతుండటం వల్ల ఏరోబిక్ వరి సాగు ప్రాముఖ్యత సంతరించుకుంది.

ఆరుతడి వరి సాగు వలన లాభాలు

★ విత్తన మోతాదు ఎకరానికి 10 నుంచి 12 కిలోలు సరిపోతుంది.
★ నాటు వేసే పద్ధతి లేకపోవటం వలన కూలీల ఖర్చు తగ్గుతుంది.
★ తొలకరి వర్షాలను వినియోగించుకొని విత్తనాన్ని సకాలంలో విత్తుకోవచ్చు. పైరు సాధారణ పద్ధతిలో కన్నా పదిరోజులు ముందుగానే కోతకు వస్తుంది. సాధారణ పద్ధతి కన్నా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది. మొక్కలకు గాలి, వెలుతురు ధారాళంగా సోకి చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సుడిదోమ, పాముపొడ తెగులు ఈ విధానంలో ఆశించవు.
★ ఈ విధానంలో ముఖ్యమైన వెసులుబాటు ఏమిటంటే వర్షాలు సమృద్ధిగా కురిసి, నీటి వనరులు నిండగానే మడిలో నీరు నిలవ గట్టి మాములు పద్ధతికి మార్చుకోవచ్చు
★ మొలకగా పెరిగి కోత వరకు ఉంటుంది. కాబట్టి స్థాన బలంతో మొక్క ఆరోగ్యంగా, బలంగా పెరిగి పైరుపై పడిపోదు. బెట్టకు గురయ్యే అవకాశాలు తక్కువ.
★ దమ్ము అవసరం ఉండదు. కాబట్టి నేల భౌతికస్థితి మార్పులకు గురికాదు. సల్ఫైడ్ ఇంజూరి తలెత్తే అవకాశం ఉండదు. అంతేకాక నీరు నిల్వ ఉండదు. వాతావరణంలోని మీథేన్, నైట్రస్‌ఆక్సైడ్ వంటి హానికర విషవాయువులు ఉత్పత్తి కావు.
★ ఖరీఫ్‌లో సకాలంలో పంట కోతలు పూర్తవుతాయి. రబీలో సకాలంలో ఇతర ఆరుతడి పంటలు విత్తుకోవచ్చు



ఆరుతడి వరి సాగులో అవరోధాలు

★ విత్తనం మొలిచిన తొలిదశలో వర్షాల మధ్య అంతరం ఎక్కువగా ఉంటే లేత మొక్కలు చనిపోయి, పొలంలో ఖాళీలు ఏర్పడతాయి. అంతేకాక వర్షాభావ పరిస్థితుల్లో బెట్టకు గురి అవుతాయి. ఇలాంటి సందర్భాల్లో పిచికారీ ఎరువులు మంచి ఫలితాన్ని ఇస్తాయి
★ ఆరుతడి వరి సాగు పద్ధతిలో ఇనుము ధాతులోపం ఎక్కువగా వస్తుంది. ఈ లోపాన్ని గుర్తించి అన్నభేధి పిచికారీతో సవరించుకోవాలి. లేదంటే పిలకల సంఖ్య తగ్గిపోతుంది
★ మరో ప్రధానమైన సమస్య కలుపు. ఈ విధానంలో కలుపు సమస్య చాలా ఎక్కువ. విత్తిన వెంటనే 35 గ్రాముల ఆక్సాడియార్జిల్ కలుపు మందును గానీ, విత్తిన 34 రోజుల లోపల 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్‌ను గానీ 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారీ చేయాలి. మొలిచిన 20 రోజుల లోపు కలుపు ఎక్కువగా ఉంటే ఎకరాకు 80 -100 మి.లీ. బిస్‌పైరిబ్యాక్ సోడియంను పిచికారీ చేసి అన్ని రకాల కలుపు మొక్కలను సమర్థవంతంగా నిర్మూలించవచ్చు
★ చౌడు భూములలో ఈ విధానం అమలు చేయలేం.

– న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు

కౌలు రైతులు రుణ అర్హత కార్డులు పొందాలని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఎవరైనా రైతులు ఇతరుల భూమిని కౌలు, బటాయి పైన సాగు చేస్తే గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి ఆర్జీ ఇస్తే దానిని పరిశీలించిన తదుపరి మండల తహసీల్దారు కౌలుదారుకు రుణ అర్హత కార్డును మంజూరు చేస్తారు.

★ ఈ కార్డు పొందిన కౌలుదారు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట నష్టపరిహారం, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీ పనిముట్లు, బ్యాంకులో పంట రుణం పొందవచ్చు.
★ ఈ కౌలుదారు రుణ అర్హత కార్డు ఒక పంట కాలానికి మాత్రమే వర్తిస్తుంది. రెండో పంట కొరకు నవీకరణ చేయించుకోవచ్చు.
★ భూమి యాజమాని, కౌలుకు భూమిని ఇవ్వడం వల్ల, భూమిపై కౌలుదారుకు ఎటువంటి యాజమాన్య హక్కులు వర్తించవు.
★ కౌలు రుణ అర్హత పత్రం ద్వారా రైతు తన పంటను మార్కెట్‌లో విక్రయించడానికి వీలవుతుంది.
★ కౌలుదారు బ్యాంకు ద్వారా పంట రుణం పొందుటకు అర్హుడు. పంట భీమా కౌలుదారునికే వర్తిస్తుంది.
★ ఈ కార్డు పొందటానికి గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్

త్రినగరి.. ఉద్యాన నగరి..!

గ్రేటర్ కార్పొరేషన్ ప్రతిపాదనలు ★ హైదరాబాద్ తరహాలో ఏర్పాటుకు యత్నాలు

న్యూస్‌టుడే, కార్పొరేషన్

'త్రినగరి... ఉద్యాన నగరిగా మారనుంది. కాజీపేట, హన్మకొండ, వరంగల్‌లోని ప్రస్తుతం ఉన్న 16 పార్కులకు మరో 20 ఉద్యానవనాలను చేర్చుతున్నారు. దీంతో ఓరుగల్లు పచ్చందాల హరివిల్లుగా రూపుదిద్దుకోనుంది. హైదరాబాద్ నగరంలోని లుంబినీ పార్కు.. ఎన్టీఆర్ గార్డెన్స్.. హుడా పార్కు ఇలా నగరంలో పూర్తిస్థాయిలో కొత్త పార్కులను అభివృద్ధి చేయాలని గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సీఎం కేసీఆర్ ఏటా బడ్జెట్‌లో కేటాయిస్తున్న రూ.300 కోట్లలో 10 శాతం అంటే 30 కోట్లతో పార్కులను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని అధికారులు సంకల్పించారు.

నగరంలో ప్రస్తుతం హన్మకొండ పబ్లిక్ గార్డెన్, కాకతీయ మ్యూజికల్ గార్డెన్, ఖిలావరంగల్ కోటలో కాకతీయ పార్కులున్నాయి. పిల్లల కోసం ప్రత్యేకంగా బాలసముద్రంలో ఏకైక చిల్డ్రన్స్ పార్కు ఉంది. అయితే ఇవి పేరుకు మాత్రమే అన్నట్లుగా పడున్నాయి. నగర ప్రజలు సేద దీరేందుకు ఒక్క పార్కూ సరిగా లేదు. అందుకే నగరవాసులు పార్కులకెళ్లడం మరిచిపోయారు. వాస్తవంగా పరిశీలిస్తే పార్కులపై పర్యవేక్షణ లేక కళావిహీనంగా మారాయి. నగర జనాభా 9 లక్షలపై చిలుకు ఉండగా రోజూ వచ్చిపోయే వారు మరో లక్షన్నర మంది వరకు ఉంటారు. వీరందరికీ ఆహ్లాదం.. ఆనందం కలిగించేలా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కొత్త పార్కులపై దృష్టి సారించింది. సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సూచనతో కొత్తగా 20 పార్కులు అందుబాటులోకి తేవాలని చూస్తున్నారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు మేయర్ నరేందర్, కమిషనర్ శ్రుతిఓజా ఉద్యాన విభాగం అధికారులు, కార్పొరేషన్ ఇంజినీర్లతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. సీఎం హామీల పథకం నిధులతో పార్కుల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కేవలం ఏడాది కాలంలో ఉద్యానవనాలను అందుబాటులోకి తేవాలని చూస్తున్నారు.



నగరంలో ప్రస్తుతం ఉన్న పార్కులు 16

కొత్తగా వచ్చేవి 20

రూ.30 కోట్లతో అభివృద్ధి

కొత్త పార్కులివే..

❐ నగరాభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ నుంచి ఏటా రూ.300 కోట్ల నిధులు కేటాయిస్తుండగా ఇందులో పది శాతం నిధులు పార్కులు, పచ్చదనం, మొక్కల పెంపక కోసం వినియోగించాలని నిర్ణయించారు. 2107-18 సంవత్సరంలో 20 పార్కులు అభివృద్ధి చేస్తారు. కాజీపేట, హన్మకొండ, వరంగల్ ప్రాంతాల్లో ఇప్పటికే లేఅవుటు ఖాళీ స్థలాలను పరిశీలించారు. ఒక్కో పార్కుకు రూ.30 లక్షల నుంచి 40 లక్షలు అవసరమవుతాయని, సివిల్ వర్క్‌లు, గ్రీనరీ, పిల్లల ఆట వస్తువులు, విద్యుద్దీపాల తదితర పనులు చేస్తారు.

❐ హన్మకొండ టీచర్స్‌కాలనీ-1, హంటర్‌రోడ్‌లోని సంతోష్‌నగర్, సహకారనగర్, శ్రీరామారావుకాలనీ (విష్ణుప్రియాగార్డెన్ దగ్గర), పరిమళకాలనీ (కుడా పార్కు), కాకతీయ కాలనీ-1, కాకతీయకాలనీ-2, కాజీపేట ఎఫ్‌సీఐకాలనీ, బాలసముద్రం పిల్లల పార్కు, కేయూసీ దగ్గర శ్రీనగర్‌కాలనీ, కనుకదుర్గకాలనీ

❐ వరంగల్‌లో: ఆటోనగర్, డాక్టర్స్‌కాలనీ, కీర్తినగర్-1, కీర్తినగర్-2, క్రిస్టియన్‌కాలనీ, టీఆర్టీకాలనీ, టెలికాం కాలనీలో పార్కులు వస్తాయి.

స్మార్ట్‌సిటీ పథకంలో పెద్ద పార్కులు..

❐ స్మార్ట్‌సిటీ పథకం పథకంలో హన్మకొండ పబ్లిక్‌గార్డెన్, వరంగల్‌లో కాకతీయ మ్యూజికల్ గార్డెన్ రెండు పార్కులను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిత్తల్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్మార్ట్‌సిటీ బోర్డు సమావేశంలో తీర్మానం చేశారు. ఈ రెండు పార్కులకు కలిపి రూ.17.56 కోట్లు కేటాయించారు. లీ అసోసియేట్స్ సంస్థ దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లు తయారుచేస్తోంది. ఇవన్నీ దాదాపు ముగింపు దశలో ఉన్నాయి.



❐ కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌ను 1995లో గ్రేటర్ తొలి కమిషనర్ శాలినిమిశ్రా హయాంలో ఏర్పాటుచేశారు. మైసూరు బృందావన్ గార్డెన్ తరహాలో తీర్చిదిద్దగా ఉత్తర తెలంగాణ జిల్లాల వాసులు అధిక సంఖ్యలో సందర్శించారు. ప్రస్తుతం ఈ పార్కును కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) విస్మరించింది. ఆరేళ్లుగా మ్యూజికల్ ఫౌంటెన్ పనిచేయడం లేదు. స్మార్ట్‌సిటీ పథకం ద్వారా కొత్తగా ఆధునిక హంగులు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధమైంది.

❐ ఇక హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్ పార్కే నగరానికి పెద్ద దిక్కు. నగర నడిబొడ్డున విశాలమైన స్థలంలో ఉన్న 65 ఏళ్ల క్రితం నాటి ఇది కళావిహీనంగా మారింది. స్మార్ట్‌సిటీ పథకంలో అభివృద్ధి చేయాలని ప్రణాళికను సిద్ధం చేశారు.

అమృత్ పథకంలో రెండు..

❐ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న అటల్ పట్టణ రూపాంతీకరణ పథకం (అమృత్)లో వరంగల్ మహానగరం చేరింది. ఐదేళ్లలో దాదాపు రూ.650 కోట్ల నిధులు రానున్నాయి. ఇప్పటికే మూడు విడుతలుగా రూ.238 కోట్లు వచ్చాయి. ఇందులో పది శాతం నిధులు పార్కుల అభివృద్ధి కోసం కేటాయించాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

❐ అమృత్ పథకం ద్వారా రెండు పార్కులను అభివృద్ధి చేయడానికి రూ.2 కోట్ల నిధులు వచ్చాయి. ఈ నిధులతో చింతల్‌లోని పుప్పాలగుట్ట, ఉర్సులోని సుభాశ్‌నగర్ పార్కులను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో నిధులు విడుదలై మూలుగుతున్నాయి. ఇక పనులు చేపట్టడమే మిగిలింది.



సమావేశంలో మాట్లాడుతున్న తెరాస ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రావు

రాజీనామా కోరే హక్కు లేదు..

జంగాపై తక్కళ్లపల్లి ధ్వజం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: గొర్రెలు, బర్రెల పేరుతో.. బంగారం పేరిట డీసీసీబీను లూటీ చేసిన జంగా రాఘవరెడ్డికి ప్రజా నేతగా పేరున్న ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావును రాజీనామా చేయాలని కోరే హక్కు ఎక్కడిదని తెరాస ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు ప్రశ్నించారు. హన్మకొండలోని తెరాస జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన జంగాపై ధ్వజమెత్తారు. డీసీసీబీ అంశంపై జిల్లాలో పదే పదే ఎందుకు చర్చ జరుగుతోందని ప్రశ్నించారు. అవును.. నేను అవినీతి పరుడినే, రాజకీయాల్లో అవినీతి తప్పదని మీడియా సాక్షిగా ప్రకటించిన ఆయన ఇపుడు తన తప్పులను కప్పిపుచ్చుకునేలా వాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రూ.7 కోట్లకుపైగా బకాయిపడి హై కోర్టుకు వెళితే నీకు మొట్టికాయలు వేయలేదా అని ప్రశ్నించారు. వివిధ కోర్టుల్లో 34 కేసులున్న ఆయన ఎమ్మెల్యే దయాకర్‌రావుపై విమర్శలు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ప్రజల సొమ్మును తినడం ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. తెరాస నాయకులను విమర్శించడం, బ్యాంకులో మాట్లాడడం కాదని, పాలకుర్తిలో మాట్లాడాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యేపై విమర్శలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. సమావేశంలో పలువురు తెరాస నాయకులు పాల్గొన్నారు.

29న జేఎన్ఎస్‌లో జాతీయ క్రీడా దినోత్సవ పోటీలు

మట్టెవాడ, న్యూస్‌టుడే: భారత హాకీ క్రీడాకారుడు, హాకీ మాంత్రికుడు, మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి (జాతీయ క్రీడా దినోత్సవం)ని పురస్కరించుకొని ఈనెల 29న హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో వరంగల్ అర్బన్ జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పలు క్రీడా పోటీలు నిర్వహిస్తామని అర్బన్ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ధనలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, హాకీ, హ్యాండ్‌బాల్, బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్ తదితర క్రీడల్లో సబ్ జూనియర్ విభాగంలో పోటీలు ఉంటాయని వివరించారు. ఆసక్తిగల క్రీడాకారులు మంగళవారం ఉదయం 8 గంటలకు జేఎన్ఎస్ క్రీడా ప్రాంగణంలో హాజరుకావాలని కోరారు.

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో

మంచి వక్తగా మారండి!

Become a Dynamic Speaker

చక్కటి హావ భావాలతో, భావ వ్యక్తీకరణతో వేదికపైనుండి మాట్లాడే ధైర్యం, నిముషాలలో అందరినీ ఆకట్టుకోగలిగే నేర్పు, నైపుణ్యం సంపాదించాలనుకుంటే రెండు రోజుల ప్రాక్టికల్ పబ్లిక్ స్పీకింగ్ కోర్సులో శిక్షణ పొంది మంచి వక్తగా, బెస్ట్ కమ్యూనికేటర్‌గా మారి అందరి మన్ననలను పొందండి.

మీరు ఉత్తమ మేనేజర్‌గా, ఎంటర్‌ప్రెన్యూర్‌గా, టీం లీడర్‌గా, ఆఫీసర్‌గా, లాయర్‌గా, డాక్టర్‌గా, విద్యార్థిగా, యూనియన్ లీడర్‌గా, కార్పొరేటర్‌గా, వాలంటరీ ఆర్గనైజేషన్ లీడర్‌గా ఉన్నతస్థాయికి ఎదగడానికి ఈ పబ్లిక్ స్పీకింగ్ కోర్స్ చాలా ఉపయోగపడుతుంది.

ఈ శిక్షణలో అభ్యర్థిని నేరుగా వేదికపైన మాట్లాడించి పొరపాట్లను సరిదిద్దుతాం. మీరు అత్యుత్తమ వక్తలుగా మారటానికి ఈ వర్క్‌షాప్‌నకు హాజరు కండి. శిక్షణ తెలుగు, ఇంగ్లిషు మాధ్యమంలో ఉంటుంది. అభ్యర్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వబడతాయి.

శిక్షణ స్థలం : ఈనాడు కాంపౌండ్, సోమాజీగూడ, ఆర్టీఏ ఆఫీసు ఎదురుగా, హైదరాబాద్.

ఫీజు : రూ. 6000/- (బ్యాచ్‌కు 30 మంది)

శిక్షణ కాలం: సెప్టెంబరు 9, 10 తేదీలు (2 రోజులు)

సమయం: ఉదయం పది నుండి సాయంత్రం ఆరు గంటల వరకు. వివరాలకు 800 8500 280, 91000 24088 నంబర్లలో సంప్రదించగలరు.

గమనిక: ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు HYD2 స్పేస్ ఇచ్చి మీ పూర్తి పేరు టైప్‌చేసి 56263579 కు SMS చేయండి.

ఉదా: HYD2 B.SRINIVAS

Online payments: http://crm.eenadu.net/vk

